ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

2022- 23 విద్య సంవత్సరానికి సంబంధించి డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు గడువు ఈనెల 15వ తేదీ వరకు అవకాశమున్నందున విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు తమ తమ దరఖాస్తులను మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని గతంలో దరఖాస్తు చేసుకోని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అబివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని జయరాంతండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోత్ చక్రు నాయక్ మనుమరాలు దివ్య- రాజు వివాహానికి మంత్రి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పడమటితండాకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కషి చేస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు, చేపడుతున్న పనులు దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో మార్పులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోనే మహిళలు, యువత కోసం ఉచిత కుట్టుశిక్షణ, మిషన్లు, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చేలా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. కాగా పడమటితండాకు చెందిన బానోత్ కోటి రూ 25 వేలు, జాటోత్ లచ్చు రూ25 వేలు, జాటోత్ చిరంజీవి రూ.38,500 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, కేతిరెడ్డి సోమ నర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ ఏదునూరి శ్రీనివాస్, పడమటి తండా సర్పంచ్ ధరావత్ రాజేందర్‌నాయక్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, రసాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



గురువారం ఆరేపల్లి రైతు వేదిక, ధాన్యం కొనుగోలు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు దగ్గర నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రవాణా సౌకర్యం కల్పించి రైతుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జూన్ 3న రైతు వేదిక వద్ద రైతు పండుగ నిర్వాహణ సందర్భంగా రైతు వేదికను సుందరంగా తీర్చిదిద్దాలనిఅన్నారు. పక్కాగా పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. రైతు వేదికను లైటింగ్ తో అలంకరించాలన్నారు. ఆకర్షనీయంగా రంగవల్లులు వేయాలని, డప్పుల సప్పుడు ర్యాలీలతో రైతు వేదిక ప్రాంగణం అంతా ఉత్సాహభరితమైన వాతావరణం కనపడాలన్నారు. రైతులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ ఉషా దయాల్ సంబంధిత రైతు సమన్వయ కమిటీ సభ్యులు మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 02 జూన్ 2023

జెండా పండుగ విజయవంతం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి సోనియ అమ్మ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని ములుగు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పార్టీ పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్‌తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రవి యాదవ్ కోరారు.

రాజీవ్‌గాంధీ క్విజ్ ఆన్లైన్ పోటీలో యువత పాల్గొనాలి

జిల్లా అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి


నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని యువత రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొనాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిదిమారం సుమారు రెడ్డి కోరారు. మండలంలోని పాలం పేట గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు అధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశం గురువారం నిర్వహించగా సుమన్ రెడ్డి మాట్లాడారు. పోటీలో పాల్గొనే వారు 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా లింక్ వస్తుందని, అందులో ములుగు నియోజకవర్గం కోడ్ 1129 ఉపయోగించాలని అన్నారు. క్విజ్ పోటీలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు శరత్,ఖాజా,అనిల్, మధుకర్,నాగరాజు,విష్ణు,వికాస్, శివారెడ్డి,రాకేష్,రాకేష్,మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ అభివృద్ధిలో తెలం'గాణం'

నేటి నుండి దశాబ్ది ఉత్సవాలు షురూ..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు కావస్తున్న ఈ తరుణంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకుంటున్న క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. అభివృద్ధి ఎంతో జరిగినా, జరగాల్సిన అభివృద్ధి మరింత వుంది. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ, రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారు. గతంలో సూరత్‌కు వలస వెళ్లిన చేనేత కార్మికులను తీసుకువచ్చి పవర్ ల్యూమ్ యూనిట్లను ఇవ్వడంతో ఉత్పత్తి ప్రారంభమైంది. కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లో పూర్తిస్థాయిలో కంపెనీలు ప్రారంభం కాలేదు. రెండు కంపెనీలు నిర్మాణాన్ని పూర్తి చేసుకోగా, ఒకే కంపెనీలో ఉత్పత్తి ప్రారంభమైంది. జిల్లాలో సీఎం పలుమార్లు వచ్చి పలు హామిలిచ్చినా నేటికీ నెరవేరని కీలకమైన హామీలు నేటికీ హామీలుగానే మిగిలిపోయాయి. కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంలో తీవ్ర జాప్యం నెలకొంది. గరీబ్‌నగర్‌ను అమీర్‌నగర్‌గా చేస్తానన్న సీఎం మాటలు నేటికీ నెరవేరలేదు. ఆదర్శ జర్నలిస్టు కాలనీ నిర్మాణం అడుగు ముందుకు పడలేదు. ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలను సీఎం మంజూరు చేసినా నేటికీ వాటికి భూసేకరణ జరుగలేదు. ఇదిలావుంటే కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామిలను విస్మరించడంతో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం స్టీలు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగలేదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అభివృద్ధిలో వేగం పెరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు, ఎస్సారెస్పీ పునరుద్ధరణ పనులు చేపట్టడంతో సాగునీటిని చివరి ఆయకట్టు వరకు తీసుకు వెళ్లగలిగారు. పంట కాలువల నిర్మాణం నేటికీ పూర్తి కాలేదు. పివి నర్సింహారావు కంతనపల్లి సుజల స్రవంతి బ్యారేజీని ప్రారంభించాల్సి వుంది. ఈ బ్యారేజీ నిర్మాణంలో బ్యాక్ వాటర్‌తో దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టేక్ వెల్ వద్ద మోటర్లను నిరంతరం నడిపి సాగునీటిని ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు పంపుతున్నారు. రామప్ప-పాకాల పైప్‌లైన్ పనులను సైతం పూర్తి చేసి నేడు పాకాల ఆయకట్టు కింద రెండు పంటలకు సాగునీరందిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 18 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుంది. ఇందులో 13 వేల 401 ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను సాగు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 349 రైతువేదికలను నిర్మించారు. ఈ రైతు వేదికల మెయింటెనెన్స్ నిధులు 4-5 నెలలకోమారు ఇవ్వడం వల్ల సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8.06 లక్షల మంది రైతులు రైతుబంధు పథకం కింద లబ్దిపొందుతున్నారు. ఈ పథకం ద్వారా రెండు పంటలకుగాను రూ.1,249 కోట్లను పెట్టుబడిగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. సీఎం వరంగల్‌కు మరో వెటర్నరీ కాలేజీని మంజూరు చేసినా ఇప్పటికీ పనులను ప్రారంభించలేదు. గొర్రెల పథకం కింద 1 లక్షా 3 వేల 833 మందికి లబ్ది జరిగింది. మొదటి దశలో 56 వేల 570 గొర్రెలను పంపిణీ చేయగా, రెండో దశలో 45వేల578 గొర్రెలను పంపిణీ చేశారు.

అమలు కాని హామీలు

1. అమీర్‌నగర్ కాని గరీబ్‌నగర్
2. పూర్తికాని ఔటర్ రింగ్ రోడ్
3. పనులు మొదలుకాని ఇన్నర్ రింగ్ రోడ్డు
4. మోక్షం లేని ప్రభుత్వ వెటర్నరీ, నర్సింగ్ కాలేజీలు
5. పెండింగ్‌లో ఆదర్శ జర్నలిస్టు కాలనీ

కాళోజీ హెల్త్ యూనివర్సిటీ



ఉద్యమ సమయంలో హామి ఇచ్చిన మేరకు వరంగల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. గతంలో తెలంగాణలోని మెడికల్ కాలేజీలన్నీ విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో వుండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వరంగల్ కేంద్రంలోనే హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలన్నీ ఈ యూనివర్సిటీ పరిధిలోనే పనిచేస్తున్నాయి. వైద్యరంగంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుంది. వరంగల్ జిల్లా కేంద్రంలో 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. సీఎం వరంగల్‌లో మరో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని మంజూరు చేసినా, ఆ పనులు నేటికీ ప్రారంభం కాలేదు. వరంగల్ కెఎంసి ప్రాంగణంలోనే పిఎంఎస్‌-ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి సేవలందిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4 ప్రభుత్వ వైద్య కళాశాలలున్నాయి. ఇందులో వరంగల్, మహబూబాబాద్‌లో ఇప్పటికే నడుస్తుండగా, జనగామ, భూపాలపల్లి జిల్లాలో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి కావాల్సి వుంది.

కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్



వరంగల్ జిల్లాలోని గీసుగొండ, సంగెం మండలాల సరిహద్దులో 1,200 ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను ప్రారంభించింది. ఇప్పటికే రెండు కంపెనీలు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నాయి. గణేష్ కంపెనీ రూ.300 కోట్ల పెట్టుబడితో ప్రారంభమై ఉత్పత్తిని సైతం ప్రారంభించింది. వెయ్యి మంది కార్మికులు ఈ కంపెనీలో పనిచేస్తున్నారు. కేరళకు చెందిన 'కైటెక్స్' కంపెనీ పనులు వడివడిగా సాగుతున్నాయి. జనగామ జిల్లా లింగాలఘనపురం మండలంలోని కల్లెం, మాణిక్యాపురంలో టెక్స్‌టైల్స్ పార్క్ పనులు జరుగుతున్నాయి. గతంలో ఇక్కడి నుండి సూరత్‌కు వెళ్లిన చేనేత కార్మికులను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తీసుకువచ్చి ఈ పార్క్‌లో అన్ని వసతులు కల్పించారు. పవర్ ల్యూమ్స్‌ను ఏర్పాటు చేయడంతో వారు ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించారు. లింగాలఘనపురం మండలం కల్లెం, మాణిక్యపురంలో 10 వేల మందికి ఉపాధి కలిగేలా 150 ఎకరాల్లో టెక్స్‌టైల్స్ పార్క్ పనులు జరుగుతున్నాయి.

కాళోజీ కళాక్షేత్రం..



హైద్రాబాద్ రవీంద్ర భారతిని తలదిన్నేలా వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మిస్తామని హామినిచ్చి ఏండ్లు గడుస్తున్నా నేటికీ పనులు పూర్తి కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు ఇవ్వక అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయి. చివరకు 'కుడా' నిధులను మళ్లించి పనులు కొనసాగిస్తున్నారు. ఆగస్టు మాసాంతానికి కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం చెబుతుంది.

పండుగలా రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రతి పల్లెలో పండగ వాతావరణం తలపించేలా అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, డిసిపి సీతారాంతో కలిసి దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం విస్తరించి ఉన్న జనగామ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల పరిధి పాలకుర్తి నియోజకవర్గ అన్ని గ్రామాల్లో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేస్తూ జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రభుత్వపరంగా నిర్వహించే ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. మన రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి సంక్షేమంలో నెంబర్ వన్‌గా ఉందని, అన్ని శాఖల్లో అనేక అవార్డులు సాధించామన్నారు. మిగతా శాఖలకు భిన్నంగా ఎక్కువ శాఖలతో మనకే ఎక్కువ అనుబంధం ఉందని. ఉత్సవాలను నిర్వహించే బాధ్యత మనపై ఎక్కువగా ఉందని సూచించారు. 21 రోజుల పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖలు ఎక్కువ భాగస్వామ్యం కావాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మరికొన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుష్కురి శ్రీనివాసరావు,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, ఆలయ చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్య శర్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, డిఆర్డిఓ గూడూరు రాంరెడ్డి, ఏపీడి నూరొద్దీన్, డిపిఓ రంగాచారి, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఏపీఎం రాచకొండ రమణాచారి తో పాటు నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, చైర్మన్లు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి : సీపీఐ

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి పట్టణం లో 280 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న గుడిసే వాసులకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. కొన్ని నెలలుగా నల్ల చెరువులో సుమారు 3000 మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారికి ప్రభుత్వం వెంటనే 120 గజాల స్థలాన్ని కేటాయించి గృహలక్ష్మి పథకం కింద రుణ సదుపాయం కల్పించాలని కోరారు. భూపాలపల్లి పట్టణ కేంద్రంలో అనేకమంది నిరుపేదలు ఇండ్లు లేక ఇంటి కిరాయి కట్టలేక జీవనం గడుపుతున్నారని అన్నారు. ఇప్పటివరకు సుమారు 150 రోజులు గడుస్తున్నా పేదలు వేసుకున్న గుడిసెల వద్దకు ఏ ఒక్క అధికారి రాలేదని, ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు అసెంబ్లీలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి గృహలక్ష్మి కింద ఇల్లు నిర్మించుకోవడానికి సహకారం అందిస్తానని చెప్పడం జరిగిందని, అది ఆచరణలో ఇప్పటివరకు సాధ్యం కాలేదని అన్నారు. జయశంకర్ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు అందజేసి మిగిలిన లేని వారి అందరికీ 120 గజాల స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా సమితి నాయకులు క్యాథరాజ్ సతీష్, నేరెళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, షాబీర్, పీక రవి, బౌతు,చరణ్, యాకుబ్,భద్రయ్య తిరుపతి,వనిత, స్నేహ, గోలి లావణ్య, గండి సుమ, మహేశ్వరి,షాజియా, రజిత తో పాటు గుడిసె వాసులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి : ఎన్ఎస్‌యుఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా జూన్ 18 న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం జయశంకర్ జిల్లా భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి యువత, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జయజయంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టుకర్ణాకర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించి కర్ణాకర్ మాట్లాడారు. ఈ పోటీలో నిజామాబాద్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి ప్రతి నిరుద్యోగ యువత విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు ముందుగా 7661899899కు మిస్డ్ కాల్ ఇచ్చి ఎస్ఎంఎస్ లింకు ద్వారా వివరాలను అందులో జూన్ 17 లోగా నమోదు చేసుకోవాలని అన్నారు. పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రథమ బహుమతి కింద ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతి కింద స్మార్ట్ ఫోన్, తతీయ బహుమతి కింద ట్యాబ్ లెట్ తోపాటు ప్రతి నియోజకవర్గంలో 40 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారన్నారు. ప్రోత్సాహక బహుమతులలో 10 స్మార్ట్ వాచ్లు, 10 ఇయర్ పాడ్లు, 10 హార్డ్ డ్రైవ్ లు ,10 పవర్ బ్యాంకులు బహుకరిస్తాయన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలోని మహిళా టాపర్లకు ప్రత్యేక బహుమతుల కింద ఎలక్ట్రిక్ స్కూటరును కూడా బహుకరిస్తారని అన్నారు. సోనియా ప్రియాంక గాంధీ చేతుల మీదుగా హైదరా బాద్‌లో ప్రధానం చేస్తారని తెలిపారు. వివరాల కోసం 7893308756లో సంప్రదంచొచ్చన్నారు. నాయకులు అనూప్, కార్తిక్, తిలక్, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మా భూమిలో చొరబడి ప్లాట్లు అంటున్న వ్యక్తులు..

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల కేంద్రంలో సర్వేనెంబర్ 580-B/1/D,580-B/1/E,580/D 582/D/1లో మార్క శంకరయ్య, మర్క అంజయ్య, మార్క ఈశ్వరయ్య మాకు వంశపారంపర్యంగా సంక్రమించిన భూమి పట్టా పాస్ పుస్తకాలు, కోర్టు పర్మనెంట్ ఇంజక్షన్ ఆర్డర్, ఎమ్మార్వో రిపోర్ట్ అన్నీ ఉన్నాయి. అయినా కొంతమంది భూకబ్జాదారులు అక్రమంగా మా భూమిని ఆక్రమించుకో వాలని ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆరోపించారు. నిన్న పత్రికా ప్రకటన ఇచ్చిన వారు కొనుగోలు చేసిన భూమి ఒక దగ్గర ఉంటే మా భూమి లోకి వచ్చి మా భూమిని వారి భూమి అంటూ దౌర్జన్యం చేస్తున్నారని, పోలీసులను తప్పుదారి పట్టిస్తున్నారని వాపోయారు. పోలీసులు తమ భూమి పత్రాలను చూడకుండా భూ కబ్జాదారులకు వంతపాడుతున్నారని అన్నారు. అంతేకాకుం డా తమపై అనేక కేసులు నమోదు చేసి చిత్ర హింసలకు గురిచేస్తున్నారని అన్నారు. జనగామ కలెక్టర్‌కు ప్రజావాణిలో పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. తమ ప్రతిష్టకు భంగం కలిగించిన వారికి లీగల్ నోటీసులు అందజేస్తామని, తహసీల్దార్ ఆఫీసులో ముత్తిరెడ్డి కాలనీకి సంబంధించిన లేఅవుట్ ప్లాన్, నాలా కన్వర్షన్ సంబంధించిన పత్రాలను చూపించాలని కోరారు.

నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

జనగామలో 'ఎర్రబెల్లి', మహబూబాబాద్‌లో సత్యవతి
హన్మకొండలో 'దాస్యం', వరంగల్‌లో 'బండా'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా ఏర్పాట్లు చేశారు. జనగామ జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, హన్మకొండలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్‌లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. భూపాలపల్లిలో రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, శాసనమండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ములుగు జిల్లాలో శాసనమండలి విప్ ప్రభాకర్‌రావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.



పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉపాధి హామీ పథకం, ఆసరా పెన్షన్లు తీసుకునేవారికి సకాలంలోనే వారికి డబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత పోస్టల్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద పనిచేసే వారి పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రతి నెలా వారి పోస్ట్ ఆఫీసు ఖాతాలో నగదు జమ చేయాలని అన్నారు. వారి ఖాతాలో జమ అయిన వెంటనే వారికి అందచేసే విధంగా పోస్టల్ శాఖా వారు చొరవ చూపాలని అన్నారు. గ్రామాల్లో ఆసరా పింఛన్లు తీసుకునే వారికి పోస్టల్ శాఖ వారు వేలి ముద్ర ద్వారా లబ్దిదారులకు అందిస్తున్న నదుతు వియయంలో మిషన్ లలో సాంకేతిక లోపాల కారణాల వల్ల ఇబ్బంది ఎదుర్కుంటున్న విషయాన్ని పోస్టల్ శాఖ వారిని అడిగి తెలుసుకున్నారు జిల్లాలో పెండింగ్‌ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ పనుల పెండింగ్ నగదు వారంలో అందరికి అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు




ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వం: ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహాముత్తారం

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తిస్థాయిలో కొనాలని చెప్పిన ప్రభుత్వం ప్రకటనలకె పరిమితమైందని ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి వర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మహాముత్తారం మండలం స్తంభంపల్లి పీపీ గ్రామంలోని ఐకేపీ కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తిస్థాయిలో కొనాలని చెప్పిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందన్నారు. నెల రోజులు గడిచిన కూడా కాంటాలు కావడం లదన్నారు. కాంటాలు ఏర్పాటు చేసి తక్షణమే రైతులకు న్యాయం చేయాలన్నారు. తాలు పేరుతో ప్రతి బ్యాగుకి రెండు కిలోల చొప్పున కట్ చేయడం వల్ల రైతులు దోపిడీకి గురవుతున్నారన్నారు. రవాణా సౌకర్యం లేదు వర్షం వస్తె టార్పిలినుల్లు లేవన్నారు. కాంటాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వక్కల సడవలి, జెడ్పిటిసి లింగమల్ల శారద, ఎంపీపీ పాల్గొన్నారు.

పోరాడేవారిపై అక్రమ కేసులా.. : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



పేదల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని సిపిఐఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేశారని సిపిఎం నాయకులపై, పేదలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. పేదల గుడిసెలు ఖాళీ చేయించిన అధికార పార్టీ నాయకులపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. భూకబ్జాదారుల కొమ్ముకాస్తున్న రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంపై సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని పేదలకు పంచేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిలుముల భాస్కర్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు లింగనబోయిన కుమారస్వామి, ఎల్ రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం శ్యామ్ నగర్ గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం అందిస్తున్న పంట నష్ట పరిహారాన్ని 263 మంది రైతులకు 320 ఎకరాలకు గాను రూ.1,72,8000 విలువైన చెక్కులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయ రంగానికి పెట్టుబడితో సహా 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తుందని అన్నారు. ధరణి వెబ్సైట్ ద్వారా గతంలో ఉండిపోయిన భూ సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు.గతంలో కూడా నేను శాసనసభ్యులు గా ఉన్నప్పుడు రెవెన్యూ సదస్సులు పెట్టి మీ భూ రికార్డ్ లని సరి చేసుకోండి,ఒకవేళ తండ్రి చనిపోతే కొడుకులకు మరియు మార్పులు చేయు విధంగా చేసుకోమంటే కూడా ఆరోజు రైతులు దానికి పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. భూ రికార్డుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలనే ఆలోచనతో ధరణి వెబ్సైట్ తీసుకు వచ్చారని అన్నారు. దీంతో గ్రామాలలో 90 శాతం భూముల వివరాలు దాదాపుగా పరిష్కారమైనవని తెలిపారు. ఇంకా 10 శాతం పరిష్కారం చేసుకోవడం కొరకు ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. ఇటీవల ప్రకతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి పాటుపడుతున్నదన్నారు.అనంతరం శ్యామ్ నగర్ గ్రామానికి చెందిన ఇద్దరికి కళ్యణ లక్ష్మీ చెక్కులను అందించారు. జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, భూపాలపల్లి ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పుల్లూరి తిరుపతిరావు, ఎంపిటిసి తరాల నరసింగం పాల్గొన్నారు.

చేసిన పనులే శాశ్వతం : ఎమ్మెల్యే

మొగుళ్ళపల్లి : ప్రజల ఓట్లతో గెలిచిన రాజకీయ పదవులు శాశ్వతం కాదని గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు శాశ్వతంగా ప్రజలకు గుర్తుండి పోతాయని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో సుమారు రూ.60 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం, రైతు వేదిక, స్మశానవాటికలను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ చదువు అన్నారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నాడు సమైక్య పాలనలో పల్లెలు అభివద్ధికి దూరంగా ఉన్నాయని ఇప్పటి పరిస్థితి చూస్తే ప్రజలకు అర్థం అవుతుందన్నారు. నాడు రెండు మూడు గ్రామ పంచాయతీలకు ఒక కార్యదర్శి ఉండేవారని కానీ ఇప్పుడు ప్రతి గ్రామానికి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఒక కార్యదర్శి నియమించిందని అన్నారు. ప్రతి 5000 వేల ఎకరాలకు ఒక రైతు వేదిక ఏర్పాటు చేసుకుని రైతులను సంఘటితం చేసిన ఘనత బిఆర్‌ఎస్‌దేనన్నారు. గత ప్రభుత్వాల పాలనలో గెలుపొందిన సర్పంచ్ ల కంటే తెలంగాణ ప్రభుత్వ పాలనలో గెలుపొందిన సర్పంచ్ లు చేపట్టిన అభివృద్ధి పనులు ఎప్పటికి గుర్తుంటాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులు సమావేశం ఏర్పాటు చేసుకుని మాట్లాడుకోవడానికి ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే రైతు వేదికలు ఉన్నాయన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు తప్పక పాటించాలని వెదజల్లే పద్ధతి ద్వారానే ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ప్రయివేటు పాఠశాలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తుల సౌకర్యం కోసం సర్పంచ్ అన్నారెడ్డి తల్లిదండ్రులైన చదువు ప్రమీల లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం తన స్వంత ఖర్చులతో మూడు లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించి సర్పంచ్‌ని అభినందించారు. తహసీల్దార్ సమ్మయ్య, ఎంపిపి సుజాత సంజీవరెడ్డి,జడ్పిటిసి జోరుక సదయ్య,పిఏసీఎస్ చైర్మన్ నర్సింగరావు,ఎంపిటిసి చదువు రాంచంద్రారెడ్డి, ఎంపిడిఓ కృష్ణవేణి, పీఆర్ ఏ ఈ రమేష్ బాబు, ఏ ఓ సురేందర్ రెడ్డి,ఏపీఓ కుమారస్వామి, పి హెచ్ సి వైద్యురాలు నాగరాణి, వివిధ గ్రామాల సర్పంచ్ లు,వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, ఏఈఓలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు పంపిణీ...

రేగొండ : మండలంలోని దామరచేపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం వచ్చిన గాలి దుమారం, వడగండ్ల వానతో గ్రామంలోని దాదాపు 38 కుటుంబాలకు సంబంధించిన ఇల్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. విషయాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి తెలియజేయడంతో సంబంధిత జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే గండ్ర ఫోన్లో మాట్లాడి సంఘటన స్థలానికి వచ్చి సర్వే చేసే విధంగా చేశారు. గురువారం దామరంచపల్లి గ్రామంలో నేరుగా బాధితుల ఇంటికి వెళ్ళి ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ.3,80,000 చెక్కులను లబ్దిదారులు 38మందికి పంపిణీ చేశారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన పంటను వ్యవసాయ ఉద్యానవన అధికారులు అంచనా వేసి ప్రభుత్వంకి నివేదిక ఇచ్చారని అన్నారు. వారికి కూడా త్వరలోనే పంట నష్టపరిహారం చెలిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ లక్ష్మీ రవి జెడ్పిటిసి విజయముత్యం, తాసిల్దార్ షరిపోద్ది న్, పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, సర్పంచ్ జూపాక నీల నీలాంబరం, ఎంపీటీసీ కవిత సామ్రాట్, వైస్ చైర్మన్ పాపిరెడ్డి , బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాజేందర్, నాయకులు బిక్షపతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ముందస్తు సన్నాహక సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహణ నిమిత్తం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాణిబాయ్‌రామారావు అధ్యక్షతన గురువారం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. మహాదేవపూర్ మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ జెడ్పీ సీఈఓ రఘువరన్ హాజరయ్యారు. మండల స్థాయి , క్లస్టర్ స్థాయి గ్రామస్థాయి అధికారులతో సమావేశమై వారు మాట్లాడుతూ మహదేవపూర్ మండలంలో జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సమర్థవంతంగా నిర్వహించుటకు తీసుకోవలసిన చర్యలపై వివరించారు. జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం రైతు వేదికల కేంద్రంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్ర సాధించిన విజయాలతో పాటు, ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా తదితర పథకాల విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులు అందరితో కలిసి సామూహిక భోజనం చేయవలసి ఉంటుందన్నారు. దీనికిగాను గ్రామస్థాయి అధికారులు వ్యవసాయ శాఖ నుండి రైతుల వివరాలను తీసుకొని ప్రతి గ్రామం నుండి సుమారు 50 మంది రైతులు రైతు దినోత్సవం లో పాల్గొనేటటు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి 50 మంది కంటే పై స్థాయి లో రైతులు వారి గ్రామపంచాయతీకి కేటాయించిన రైతు వేదికలకు పండుగ వాతావరణంలో హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాణి భాయి రామారావు, జడ్పిటిసి గుడాల అరుణ, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతయ్య మరియు శ్రీ రవీంద్రనాథ్ ఎంపీడీవో, క్లస్టర్ లెవల్ అధికారులు, ఎపిఓ రమేష్, ఐకెపి ఏపిఎం రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి ప్రభావతి, అగ్రికల్చర్ ఏఈవో లు , ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

చల్లా ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలం బొమ్మాపూర్ గ్రామ వాస్తవ్యులు సూరం బాపిరెడ్డి-రాజేశ్వరి కుమార్తె సంధ్యారాణి-శ్రీనివాస్‌రెడ్డి వివాహ వేడుకలు గురువారం జరిగాయి వధూవరులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారంసహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ఆశీర్వదించారు.

దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశం



నవతెలంగాణ-పలిమెల

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వం నిర్వహించే పనులు, కొత్తగా చేసే పనులను ప్రజల ముందు ఉంచే దిశగా కృషి చేయాలని ఎంపీడీఓ చల్లా ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ కుర్సం బుచ్చక్క అన్నారు. దశాబ్ది ఉత్సవాలపై ముందస్తు సమీక్ష సమావేశం మండలంలో గురువారం నిర్వహించి వారు మాట్లాడారు. జూన్2 నుంచి నిర్వహించే కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, అన్ని గ్రామాల సర్పంచులు, ఏపీవో సునీత, ఏపిఎం రవి కుమార్, ఏఈఓ పద్వి టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నేలపోగుల గ్రామ విద్యార్థుల కోరిక మేరకు నేలపోగుల ఎంపీటీసి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేశారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడాలు కూడా ముఖ్యమేనని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గైని ప్రవీణ్, తేరల శ్రీకాంత్, ఆకుల సాయి కందగట్ల భాస్కర్ విద్యార్థులు దయాకర్, విజయ్, శివ, ఆనంద్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఆధునిక డిజైన్లతో ప్రభావితం చేస్తుంది

సీతక్క ములుగు ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆధునిక టెక్నాలజీ సహాయంతో అనేక రకాల డిజైన్లతో వన్ గ్రామ్ గోల్డ్ ప్రస్తుత మార్కెట్ను విస్తృతంగా ప్రభావితం చేస్తుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో జాతీయ రహదారి వెంట లక్ష్మీ వన్ గ్రామ్ గోల్డ్ షాపును ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వన్ గ్రామ్ గోల్డ్ విభాగంలో లేటెస్ట్ టెక్నాలజీతో అనేక రకాల డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయన్నారు. అసలు గోల్డ్ కన్నా వన్ గ్రామ్ గోల్డ్ నగలు మార్కెట్లో జిగేలు మంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా మహిళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేబోయిన సజన, మండల మహిళ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మహిళ ఉపాధ్యాయురాలు చొప్పదండి వసంత, సూదిరెడ్డి జయమ్మ ఏనుగు సునీత, బద్దం లింగారెడ్డి, జంపాల చంద్రశేఖర్, పంగ శ్రీను, కొర్ర శ్రీను, కోరం రామ్మోహన్, ఏనుగు శేఖర్, గోపిదాసు వజ్రమ్మ కట్ల ప్రమీల, వినోద తదితర నాయకులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే సీతక్క

మండలంలోని లక్ష్మీపురం గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపనలో గురువారం ఎమ్మెల్యే సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ భూదేవి శ్రీదేవి సహిత గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం గ్రామానికి ఎంతో మేలు చేస్తుందని సీతక్క అన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవతల ఆశీర్వాదాలు అందుకుని, అందరూ ఐకమత్యంగా ఉంటూ, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని అన్నారు. అలాగే బొడ్రాయి మహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆలయ కమిటీకి 10,000/- రూపాయలు విరాళాన్ని అందించారు. అనంతరం గ్రామస్థులు సీతక్క ని శాలువాలతో సన్మానించారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, తండా కష్ణ, వాసం బాబు, జంపయ్య, కల్తీ సాంబయ్య, బుజ్జక్క, సారక్క, చిడెం బుచ్చక్క, యాదవ సంఘం నాయకులు, ఎస్టీ సంఘం నాయకులతో గ్రామస్థులు పాల్గొన్నారు.



రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

డిఆర్డిఓ పిడి పురుషోత్తం

నవతెలంగాణ-గణపురం


తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 3న జరిగే రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని డిఆర్డిఓ పిడి పురుషోత్తం అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అగ్రికల్చర్, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు క్లస్టర్లలో ఉన్న రైతు వేదికలకు జిల్లా స్థాయి అధికారులను గణపురం రైతు వేదికకు తాను, ధర్మరావుపేట రైతు వేదికకు మహదేవ్ పూర్ ఈఈ తిరుపతి, చెల్పూర్ రైతు వేదికకు డిస్ట్రిక్ గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ శ్రీనివాస నోడల్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారన్నారు. అగ్రికల్చర్ ఏఈవోలు, ఏవో సర్పంచుల ఎంపిటిసి లను సమన్వయం చేసుకొని రైతులను మొబిలైజ్ చేయాలన్నారు. రైతు వేదికలో సమావేశానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సమావేశాంతరం భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏపీఎం మరియు సీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ఎంపీవోలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యకమంలో ఎంపీడీవో అరుంధతి. ఎంపీఓ హరిచంద్ర రెడ్డి. ఏవో ఐలయ్య. ఏపీఎం ధర్మేంద్ర. పంచాయతీ కార్యదర్శులు హేమంత్, నవీన్, రమేష్, శ్రీకాంత్, సరిత. శ్రావణి. ఏఈఓ లు మౌనిక , సోనీ. ప్రణయ్, సీసీలు బాబా తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ విద్య

నవతెలంగాణ-మంగపేట

ఉన్నత ఆశయాలతో చదివే విద్యార్థులకు ఉత్తమ విద్య ప్రభుత్వ కళాశాలల్లోనే దొరుకుతుందని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య అన్నారు. గురువారం కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరం ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఫలితాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉన్నత ప్రమాణాలు, విలువలతో కూడిన విద్యను అందించడానికి అధ్యాపకులు శ్రమిస్తున్నారని ప్రిన్సిపాల్ వెంకటయ్య తెలిపారు. ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలతో పాటు ఉపకార వేతనాలు అందిస్తున్న ప్రభుత్వ కళాశాలల్లోనే తమ పిల్లలు చదివే విధంగా తల్లి తండ్రులు ముందుకు రావాలని కోరారు. కళాశాల అధ్యాపక బృందం వై రేణుకాదేవి, జె.జ్యోతిర్మయి, ఎం సంతోష్ కుమార్, ఎం.లక్ష్మణ్, పి.అనిల్ కుమార్, జె.రవీందర్ నాయక్, బి.శ్రీనివాస్, ఎం.చిరంజీవి, బోధనేతర సిబ్బంది దేవదాసు, లక్ష్మి పాల్గొన్నారు.



చేపల పెంపకానికి ఫిష్ బ్రీడింగ్ అనుకూలం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఫీస్ బ్రిడింగ్ తీయడంతో చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని ఉపాధి హామీ పథకం ఏపీఓ హరీష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధి ఫిష్ బ్రీడింగ్ పనులను ఏపీఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఓ ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు ఫిష్ బ్రీడింగ్ కొలతలు, ఫిష్ బ్రీడింగ్ తీయడం వల్ల చేపల పెంపకంకు అనుకూలంగా ఉంటుందని, ఆ చెరువు సారవంతమైన మట్టిని రైతులు పంట పొలాలలో వేసుకుంటే పంట అధిక దిగుబడికి ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. కూలీలకు పిష్ బ్రీడింగ్ కొలతలపై అవగాహన కల్పించారు. ఫామ్ ఫౌండ్ లో నీరు నిలువగా ఉండడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మెడగాని రాజయ్య, మేట్స్ కిష్టయ్య, రమేష్, కూలీలు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో రియల్ దందా....!

అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు
చోద్యం చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-గణపురం

చెల్పూర్ గ్రామంలో రియల్ దందా జరుగుతోంది. అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. పచ్చని పంట పొలాలను నాశనం చేసి ప్లాట్లుగా విభజించి రియల్ దందా కొనసాగిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో పుట్టగొడుగుల్లా ఎవరు పడితే వారు రియల్ దందాను కొనసాగిస్తున్నారు. చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి జెన్కో ఉండడం గ్రామం పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందడంతో వాణిజ్య వ్యాపారస్తులు చేల్పూర్ ఏరియాపై దృష్టి సారించారు. దీంతో రియల్ వ్యాపారులు ఇది ఆసరా చేసుకొని పంట పొలాలను అతి



తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి గజానికి 25 నుండి 30 వేల వరకు విక్రయిస్తున్నారు. మాధవరావు పల్లి కాలనీ ఏరియాలో మెడికల్ కాలేజీ పడడం 1000 క్వార్టర్సులు, నూతనంగా మరో 1500 క్వార్టర్సులు పడడంతో అటువైపు కూడా రియల్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా రియల్ దందా కొనసాగిస్తున్నారు. జెన్కో మొదటి గేటు సమీపం ఆర్టిఏ కార్యాలయం ముందు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి అధిక ధరకు విక్రయిస్తున్నారు. వాస్తవానికి రియల్ దండ చేసేవారు పంట పొలాలను ముందుగా నాలా పర్మిషన్ గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకొని కొంత భూమిని గ్రామపంచాయతీకి అభివృద్ధికి ఇవ్వవలసి ఉంటుంది. అదేవిధంగా వాటర్ ట్యాంక్. రోడ్లు. డ్రైనేజీలు అన్ని నిర్మించాకే ప్లాట్లుగా విభజించి అమ్మవలసి ఉంటుంది. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా రియల్ వ్యాపారస్తులు ప్లాట్లుగా విభజించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రియల్ వ్యాపారుల వద్ద అనుమతులు ఉన్నాయో లేవో చూసి అనుమతులు లేని ప్లాట్లపై కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని మొట్లపల్లి ,జెడ్పిహెచ్ పాఠశాల ఆవరణలో జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను ఎంపిడిఓ కృష్ణవేణి, స్థానిక సర్పంచ్ నరహరి పద్మ లు గురువారం ఘనంగా సన్మానించారు.ఇటీవల జరిగిన సీఎం కప్పు 2023, 42వ జాతీయ షూటింగ్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించుటకు ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై సన్మానించారు. గత మే 27,28, 29న జరిగిన జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొన్న జె సుశాంత్ , డి.విజయ్, సీఎం కప్పు 2023లో భాగంగ గత నెల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారిణిలు ఐశ్వర్య, అక్షయ, పూజ, శ్రీనిత,నవ్య,అక్షయ లను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడతాయని అన్నారు. క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడాకారులు మండల జిల్లా రాష్ట్రస్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు గుండెల్లి రాజయ్యను అభినందించారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన శ్రావ్య, రామ్ చరణ్ లను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్, వీరయ్య రవీందర్ ,శ్రీధర్ స్వామి, మధుసూదన్, రవి ప్రసాద్, కార్యదర్శి సుజాత, కారోబార్ వెంకటేశ్వర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి దుక్కిటే ద్దు మతి చెందిన సంఘటన మండలంలోని జడల పేట గ్రామంలో గురువారం జరిగింది గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన భయగాని గణపతికి సంబంధించిన దుక్కిటేద్దు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో బుధవారం సాయంత్రం మృతి చెందింది.ఎద్దు విలువ 40 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ఎద్దులను మేత కోసం బయటికి తీసుకెళ్తున్న క్రమంలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఉన్న ప్రాంతంలోకి వెళ్లాయని తెలిపారు. ఈ క్రమంలో ట్రాన్స్ఫార్మర్ కు ఉన్న ఎర్త్ వైర్ ద్వారా విద్యుత్తు ప్రసారం జరిగింది. ప్రమాదవశాత్తు వైరుకు ఎద్దు తగిలి మృచెందిందని గ్రామస్తులు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్‌కు విద్యుత్ సంభవిస్తుందని పలుమార్లు సంబంధిత అధికారులు తెలిపినా పట్టించుకోకపోవడం మూలంగానే ప్రమాదం జరిగిందని భాదిత రైతు గణపతి తెలిపారు. నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఘనంగా ఎంపీపీ రాణిబాయిరామారావు జన్మదినం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవ పూర్ ఎంపీపీ బన్సోడ రాణిబాయిరామారావు జన్మదిన వేడుకలు గురువారం అధికారులు కార్యాలయం సిబ్బంది, జెడ్పీ డిప్యూటీ సిఈఓ రఘువరన్ సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు చల్ల ఓదెల్, రవీందర్ రెడ్డి, ఎంపిడిఓ రవీంద్రనాథ్, డి ఈ లు వెంకటేశ్వర్లు, ఏఓ ప్రభావతి, ఎంపిఓ ప్రసాద్, ఏపిఎం రవీందర్, సర్పంచ్‌లు పద్మ రాజమ్మ, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో చెన్నూరు క్రీడాకారుల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన క్రీడాకారుడు బాలబోయిన సందీప్, రావుల కుమారస్వామి జాతీయస్థాయి ఫిస్ట్ బాల్ క్రీడల్లో ప్రతిభను కనబరిచారు. గురువారం ఫిస్ట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ కొమ్ము వెంకట్, వరంగల్ జిల్లా సెక్రెటరీ కిరణ్ మాట్లాడుతూమే 29,30,31 తేదీలలో చెన్నయ్ లో జరిగిన ఐ ఎఫ్ ఏ 2023 ఫిస్ట్ బాల్ జాతీయ స్థాయి చాంపియన్ షిప్ పోటీలు జరిగాయని తెలిపారు. ఈ పోటీలో దాదాపు 40 జట్లు పాల్గొన్నా యన్నారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ టీమ్ మూడవ స్థానం దక్కించుకుంది. తెలంగాణ టీమ్ కి పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామానికి చెందిన బాలబాయిన సందీప్, రావుల కుమారస్వామి తెలంగాణ తరుపున ఆడి తతీయ స్థానం సాధించడంతో జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచారని తెలిపారు. జాతీయస్థాయి క్రీడల్లో చెన్నూరు గ్రామాన్ని పతక స్థాయికి గుర్తింపు తీసుకువచ్చిన క్రీడాకారులను వెంకట్ కిరణ్ లతోపాటు చెన్నూరు గ్రామానికి చెందిన దొంతమల్ల గణేష్ అభినందించారు.




ఉపాధి హామీని పకడ్బందీగా అమలు చేయాలి

వ్యకాస జిల్లా కార్యదర్శి పొలం చిన్న రాజేందర్

నవతెలంగాణ -మహాముత్తారం


జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అనేక పోరాటాల ఫలితంగా తీసుకురావడం జరిగిందని, ఆ చట్టానికి కేంద్ర బీజేపీ సర్కారు నిధుల కోత విధిస్తూ నిర్వీర్యం చేస్తుందని, ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలం చిన్న రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం మహాముత్తారం మండల కేంద్రంలోని మౌతా కుంటలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొలం రాజేందర్ కలిసి సందర్శించి కూలీలతో సంభాషించారు. పని ప్రదేశంలో మౌలిక వసతులు టెంట్, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలన్నారు. మంచినీరు, మజ్జిగ సౌకర్యం ఏర్పాటు చేయాలన అన్నారు. చిన్న పిల్లలు ఆడించడానికి ఆయా అందుబాటులో ఉంచాలన్నారు. రోజుకు రూ.276 చట్టంలో పొందుపరిచినప్పటికీ కనీస వేతనం కూడా చెల్లించడం లేదని వాపోయారు. వారం రోజులు పని దినాలు పనిచేస్తే 500 రూపాయలు అకౌంట్ లో పడిందన్నారు. ఇట్లయితే కూలీలు బ్రతికేది ఎట్లా అని అన్నారు. పని జరిగిన రోజులలో పే స్లిప్ ఇవ్వని కారణంగా ఏ పనికి ఎంత వేతనం ఇస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. సీనియర్ మేట్లకు మాస్టర్ రోల్ రద్దు చేసిందన్నా ఫోటోలు తీసిన అప్లోడ్ సమస్య ఉందని, ఒకవేళ అప్లోడ్ కాకపోతే ఆరోజు ఆబ్సెంట్ వేస్తున్నారని అన్నారు. రోజు కూలి పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.600 ఇవ్వాలన్నారు. 200 పని దినాలు ప్రతి కుటుంబానికి కల్పించాలని, తదతర సమస్యలు పరిష్కరించాలని అన్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

నవతెలంగాణ-వెంకటాపూర్

మండల కేంద్రంలో తడిచిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ హాజరై మాట్లాడారు. పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి రోజులు గడుస్తున్నా కొనడంలో జాప్యం జరుగుతోందన్నారు. దీంతో వర్షం కారణంగా ధాన్యం పూర్తిగా తడిచిందన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, తడిసిన వడ్లను కొనుగోలు చేయాలని కోరారు. ఇప్పటి వరకు పంట నష్ట పరిహారం ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పోయిన ప్రతి రైతుకూ పరిహారం చెల్లించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలోనే రైతులకు సరైన న్యాయం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిలి రవి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మామిడి శెట్టి స్వామి, బుస సాంబయ్య పాల్గొన్నారు



ఉత్సవాలను పండగలా జరిపించాలి

ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను ఊరూరా వాడవాడలా పండగలా జరపాలని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూన్ 22 వరకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించి ఎంపీపీ మాట్లాడారు. ఇందుకు అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి నాగ పద్మజ మాట్లాడుతూ రోజువారి కార్యక్రమాలలో శాఖల పరంగా ఉన్న కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో జూలూరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించనైనది ప్రత్యేక అధికారులను తమ వంతు పాత్ర పోషించి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు తాసిల్దార్ అల్లం రాజ్ కుమార్, వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ఎం ఈ ఓ దివాకర్, మండల పంచాయతీ అధికారి సాజిదా బేగం, డి ఈ ఐ బి శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ మాధవి శీతల్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



చైతన్యం చేసిన వారిపై కేసులా...

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల పరిధిలోని చిన్నారామాచర్ల గ్రామంలోని 174 సర్వే నెంబర్లలో గతంలో ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూమిని కాకుండా అక్రమంగా ప్రభుత్వ భూమే కదా అని ఇష్టం వచ్చినట్లు ఆక్రమించి సాగు చేస్తున్న వ్యక్తులను పక్కనబెట్టి మండల పరిధి గూడు లేని నిరుపేదలను ఏకం చేసి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయించడం తప్పా అని నిరుపేదలు మండిపడ్డారు. మండల పరిధి ఇండ్లు లేని నిరుపేదలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం బైఠాయించారు. 174 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి 80 ఎకరాల్లో నిరుపేదలైన ఏడుగురికి 8 ఎకరాల 20 గుంటలు కేటాయించగా నాలుగైదు కుటుంబాలకు చెందిన వ్యక్తులు చనిపోయారన్నారు. రెండు కుటుంబాలకు చెందిన వ్యక్తులే ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఆ భూమిలో ప్రభుత్వ భూమి అని చెప్పినప్పటికీ కొందరు బలవంతంగా అనుభవిస్తున్నారన్నారు. పది రోజుల నుండి పార్టీ ఆధ్వర్యంలో ఆ భూమిలో గుడిసెలు వేసుకోవాలని సూచించడంతో గుడిసెలు వేసే ప్రయత్నం చేస్తుండగా అధికారులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి గురువారం ఏడుగురిని రిమాండ్‌కు పంపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార యంత్రాంగంతో సర్వే జరిపించి అప్పుడు కేటాయించిన వారిలో వారసులకు చెందాల్సిన భూమిని కేటాయించ మిగతా భూమిని నిరుపేదలకు పంచాలని కోరుతున్నారు. అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు.



అక్రమ కేసులు ఎత్తివేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పేద ప్రజల హక్కులకై పోరాటం చేస్తున్న సిపిఐఎం నాయ కులు, పోరాటంలో పాల్గొన్న పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో ప్రభుత్వ భూములు పేదలు గుడిసెలు వేశారని తెలిపారు. గుడిసెలు వేసినందుకు సీపీఐఎం నాయకులు, పేదల పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన వారిని విడుదల చేయాలని కోరారు. భూ కబ్జాదారుల కొమ్ము కాస్తున్న వారిని, సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ కుమార్,గుండె సమ్మయ్య, గుండె సమ్మయ్య, గడ్డం పరశురాములు, ఎండి అబ్బాస్, ఎండి మైబు, ఎల్లయ్య, సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి : తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-జఫర్‌గడ్

పేదల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ అక్రమ కేసులు వెంటనేలి ఎత్తివేసి జైలుకు పంపిన నాయకులను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుండి కాపాడి పేదలకు పంచాలన్నారు. పేదల గుడిసెలు కూల్చి కాల్చివేసిన అధికార పార్టీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భర్త గిరబోయిన అంజయ్యపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. భూకబ్జాదారుల కొమ్ముగాస్తున్న రెవెన్యూ పోలీస్ యంత్రాంగంపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు పేదలకు దక్కేంతవరకు పోరాడతామన్నారు. నాయకులు వడ్లకొండ సుధాకర్, మాజీ సర్పంచ్ ఉప్పునూతల మల్లయ్య పాల్గొన్నారు.

ఆర్థిక అభివృద్ధికి ఉచితకుట్టు శిక్షణ : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి



ఉచిత కుట్టు శిక్షణ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని గూడూరులో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంలో మహిళలకు పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఉచిత కొట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఆర్థికంగా పారిశ్రామికవేత్తలుగా స్థిరపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, గూడూరు సర్పంచ్ మంద కొంరయ్య, ఉప సర్పంచ్ అరుణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులి ఐలోని, ఎంపీటీసీ చెరిపెల్లి రాజేశ్వరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

నవతెలంగాణ-పాలకుర్తి



10 పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు దాతలు మండలంలోని బమ్మెరలో ప్రోత్సాహకాలను, నగదును అందజేశారు. గురువారం బమ్మెర ఉన్నత పాఠశాలలో బమ్మెర మాజీ సర్పంచ్ ధార సోమయ్య జ్ఞాపకార్థం పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాకాలను నగదున అందజేశామని రిటైర్డ్ ఉపాధ్యాయుడు ధార నాగయ్య తెలిపారు. ప్రథమ ప్రోత్సాహక నగదు బహుమతి 5 వేలు, ద్వితీయ ప్రోత్సాహక నగదు బహుమతి 3 వేలు, తతీయ ప్రోత్సాహక నగదు బహుమతి 2 వేలు, నాలుగవ ప్రోత్సాహక బహుమతి 1000 రూపాయలు అందించామన్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇచ్చేది చిన్న మొత్తమే అయినా సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ప్రోత్సాహక బహుమతి అందిస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. రామ్మోహన్ రావు, సర్పంచ్ నాగభూషణం, మండల వైస్ ప్రెసిడెంట్ ధార శారద శంకరయ్య, ఉపాధ్యాయులు సూర్యప్రకాష్ పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ లు, ,తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్ రిత్విక్‌సాయిని టీఎన్జీవోస్ అభినందన



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండకు చెందిన కొట్టే రాధాకృష్ణ మంజుల దంపతుల కుమారుడు రిత్విక్‌సాయి సివిల్స్ ఫలితాల్లో 558 ర్యాంక్ సాధించగా గురువారం వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో రిత్విక్ సాయికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. సివిల్ ర్యాంక్ సాధించడం అభినందనీయమని చెప్పారు. నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సదానందం గౌడ్, వేముల వెంకటేశ్వర్లు, మాడిశెట్టి శ్రీనివాస్, రామకృష్ణ, రాజేష్, భరత్, గజ్జల కుమారస్వామి పాల్గొన్నారు.

సీఎం కప్ ఆర్చరీలో పథకం సాధించిన ఆర్‌డిఎఫ్ విద్యార్థి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్‌కు విద్యార్థి బి.గంగరాజు ఈ నెల28 నుంచి 31వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ ఆర్చరీ టోర్నమెంట్‌లో బాలుర విభాగంలో వెండి పతకంతో పాటు రూ.15 వేల నగదు బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.జనార్దన్ తెలిపారు. గురువారం కళాశాలలో విజేతను అభినందించారు. ఈకార్యక్రమంలో కోచ్ చందూలాల్, జయ దాస్, ఏఓ యాకాంబ్రం, వైస్ ప్రిన్సిపాల్ రాజు, శ్రీలత, శ్రీరాం మూర్తి, బిక్షపతి,ముద్దుకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

టీఎస్ బీపాస్‌లోనే భవన నిర్మాణ అనుమతులు

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

టీఎస్ బిపాస్‌లోనే భవన నిర్మాణ అనుమతులు పొందాలని జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన గ్రేటర్ వరంగల్ పరిధిలోని నయింనగర్ నాల, ప్రెసిడెన్సీ స్కూల్ వద్ద నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్‌ను, పలు డివిజన్‌లలో పారిశుధ్యాన్ని టీఎస్ బిపాస్ క్రింద భవన నిర్మాణ అనుమతుల నిమిత్తం స్థలాలను పరిశీలించారు. టీఎస్ బిపాస్ క్రింద ఇంటి నిర్మాణం మంజూరు కొరకు హన్మకొండలోని జవహర్‌నగర్, విద్యానగర్, రాం నగర్, భావానినగర్, బాలసముద్రం, ఆసియన్ మాల్ సమీపం లోని స్థలాలను కమిషనర్ పరిశీలించి టీఎస్ బిపాస్‌లోనే భవన నిర్మాణ అనుమతులు పొంది నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎలాంటి డివియేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రెసిడెన్సీ స్కూల్‌నాల, రిటైనింగ్ వాల్‌పనులను పరిశీలించి పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని, నయీంనగర్ నాలా పూడికతీతను పరిశీలించి వరద నీరు సులువుగా వెళ్లేలా పూడికతీత జరగాలని, నయింనగర్ బ్రిడ్జి క్రిందఉన్న 4 వెంట్లలో ఉన్న పూడిక పూర్తిస్థాయిలో పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం గోపాల్‌పూర్ వద్ద చెత్త సేకరిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ లాగ్ బుక్ పరిశీలించి ప్రతిరోజు తప్ప నిసరిగా 2 ట్రిప్పులు రాంపూర్ డంపింగ్ యార్డు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సీఎం హెచ్ ఓ ను ఆదేశించారు.కమిషనర్ వెంట సిపి వెంకన్న, సీఎం హెచ్ ఓ రాజేష్, ఎస్ఈ కృష్ణ రావు,ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, సంతోష్ బాబు, కిరణ్, తదితరులు ఉన్నారు.

అంబరాన్ని అంటేలా దశాబ్ది ఉత్సవాలు

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలలు కన్న బంగారు తెలంగాణ దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం పురోగమి స్తుందని ఈదశాబ్ద ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. స్వరాష్ట్రం సాధించి పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి పూనుకుంది అందులో భాగంగా తూర్పు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని గోల్డెన్ ఫంక్షన్ హాల్లో రైతురుణ విమోచన సమితి అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యతో కలిసి ఉత్సవాల విజయవంతానికి వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, తూర్పు డివిజన్లోని కార్పొరేటర్లు డివిజన్లో అధ్యక్షులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి ఎంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో సాధించుకున్నామని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా నడిపించుకుంటూ అభివృద్ధి ఫలాలను ప్రజలకు దక్కేల ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈ దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం అందించిన షెడ్యూల్లో ఉన్న విధంగా నిర్వహించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహించ తలపెట్టిన దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ శాఖలో ఆధ్వర్యంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లో కార్పొరేటర్లు, అదనపు కలెక్టర్ అశ్వినీతానాజీవాకాడే, ఆర్డీవో మహేందర్ జి, తహశీల్దార్‌లు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

ప్లాట్ల క్రమబద్ధీకరణకు చేసుకున్న (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఆమె కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఎల్ఆర్ఎస్, టిఎస్‌బిపాస్, అక్రమ లేఅవుట్‌లు, శిథిలావస్థల భవనాల తొలగింపు ప్రగతిపై అధికా రులతో సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో ప్లాట్ల క్రమబద్ధీకరణకు సుమారు లక్ష దరఖాస్తులు వచ్చాయని, వాటిని వేగవంతంగా పరిష్కరించి, క్రమబద్ధీకరించుటకుగాను 42 మంది ప్రొఫెషనల్ సర్వేయర్‌లను నియమించామన్నారు. దరఖాస్తుల పరిష్కరణలో పురోగతి లేకపోవడంపై ఆగ్రహంవ్యక్తం చేస్తూప్రతి సర్వేయర్ రోజుకు కనీసం 35 దరఖాస్తులను పరిష్కరించాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూన్ చివరి నాటికి నిబంధనల మేరకు అర్హత గల దరఖాస్తులన్నీ క్రమబద్ధీకరించాలన్నారు. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు వారి పరిధిలో గల సర్వేయర్లపై నిత్యం పర్యవేక్షిస్తూ ప్రతిరోజు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకుంటూ ఉన్నతాధికా రులకు నివేదించాలన్నారు.నగర ప్రజలు సులువుగా, వేగవంతంగా భవన నిర్మాణా ల అనుమతులు పొందుటకు మంత్రి కేటీఆర్ టీఎస్ బిపాస్‌ను ప్రవేశ పెట్టి అమలు చేయడం జరుగుతున్నదని చెప్పారు. టీఎస్‌బీపాస్‌లో దరఖాస్తూ పెండింగ్‌లో ఉండకుండా21 రోజుల్లోగా అనుమతులు మంజూరు చేయాలన్నారు.

టీఎస్ బిపాస్ క్రింద 11616 దరఖాస్తులు రాగా 11208 దరఖాస్తులకు నిర్మాణ మంజూరు ఇవ్వగా 408 వివిధ కారణాల వల్ల తిరస్కరించినవి, తిరిగి సమర్పించాలన్నారు. సైట్‌ఇంజనీర్లు దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో 404 శిథిలావస్థలో ఉన్న గుర్తించగా 211 గృహాలను తొలగించడం జరిగిందని, 193 భవనాలను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో తమ తమ ప్రాంతాల్లో శిథిలావస్థలో ఉన్న గహాలున్నట్లయితే తొలగించుటకు గాను టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తేవాలని ప్రజలను కోరారు.అనధికార లే ఔట్లు, నిర్మాణాలు జరుగకుండా కఠినంగా వ్యవహరించి బల్దియా ఆదాయం పెరిగేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు.అనధికార లే ఔట్లు జరగకుండా చైన్మెన్లు , టిపిబిఓలు వారివారి డివిజన్లలో క్షేత్ర స్థాయిలో ప్రతిరోజు తిరిగి గుర్తించాలని అన్నారు. అనుమతి లేనిలేఔట్లు, బఫేర్ జోన్‌లలో నిర్మించే భవనాలు, డివియేషన్‌ల వివరాలు పైఅధికారులకు తెలియజేసి నిర్మాణాలు ప్రాథమిక దశలో ఉన్నపుడే తొలగించాలని పేర్కొన్నారు.

నాలా బఫర్‌జోన్లలో నిర్మాణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉందన్నారు.కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా మాటాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్లాట్ల క్రమబద్ధీకరణలో నిర్లక్ష్యం తగదని, నిబంధనల మేరకు పూర్తి పారదర్శకంగా సకాలంలో పూర్తి కావాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా పాల్పడినచో చర్యలు తీసు కోవడం జరుగు తుందన్నారు. వచ్చేవారం దరఖాస్తుల సమీక్షిస్తామని పరిష్కరణలో పురోగతి లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో సిటీ ప్లానర్ వెంకన్న ఉప కమి షనర్లు శ్రీనివాస్‌రెడ్డి, జోనా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ 'పోరంబోకు' భూమికి ఎసరు





ఫైల్‌ఫోటో

- 121/1 సర్వే నెంబర్‌లో అక్రమ రిజిస్ట్రేషన్‌లు
- పోరాడి సాధించుకున్న భూమి పరుల పాలు
- ప్రశ్నార్థకంగా అంబేద్కర్‌భవన్‌కు స్థల కేటాయింపు

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణ నడిబొడ్డు మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కన ఉన్న సర్వే నెంబర్ 121/1లోని ప్రభుత్వ 'పోరంబోకు' స్థలాన్ని కాజేసేందుకు కొందరు ఎసరు పెట్టారు. కోట్ల విలువజేసే ఈ భూమిని అడ్డదారుల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. 2010లో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాల కోసం పేదలు కేసులను ఎదుర్కొని రక్షించారు. ఈ పరిస్థితుల్లో భూ వివాదం నెలకొనగా రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి తేల్చేసి హద్దు రాళ్లను పాతారు. సర్వేనెంబర్ 121లో 4.06 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో 20 గుంటల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ 'పోరంబోకు' భూమి ఉంది. ఈమిగిలిన స్థలంపై కన్నేసిన కొందరు అధికారపార్టీకి చెందిన ఓ నాయకుడి అండదండతో కైవసం చేసుకొనేందుకు పావులు కదుపుతున్నట్లు విమర్శలు వెలువడుతున్నాయి. ఇటీవల ఈ ప్రభుత్వ స్థలంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అంబేద్కర్ భవన్ నిర్మాణం చేయడానికి సంకల్పించారు. ఈ మేరకు ఎస్‌డీఎఫ్ కింద రూ.1కోటి నిధులను మంజూరు చేయించారు. ఎమ్మెల్యే నిర్ణయాన్ని దళితులు హర్షం వెలుబుచ్చుతూ స్వాగతించారు. ఈ సర్వేనెంబర్‌లో ఖాళీగా ఉన్న 1.06 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్‌భూమి మొత్తంగాను స్వాధీనం చేసుకొని అంబేద్కర్ భవన్‌కు కేటాయించాలని దళిత, ప్రజాసంఘాల జేఏసీ నాయకులు కోరుతున్నారు. ఆక్రమణకు గురికాకుండా రక్షించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. తాజాగా నెలకొన్న ఈ భూవివాదం వల్ల అంబేద్కర్ భవన్‌కు స్థల కేటాయింపు సంకటంగా మారింది.

పోరంబోకు స్థలంలో రిజిస్ట్రేషన్‌లపై అభ్యంతరాలు...

సర్వే నెంబర్ 121లోని 4.06 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో అసైన్డ్ చేయని 20గుంటల విస్తీర్ణం కలిగిన పోరంబోకు స్థలం కూడా ఉంది. కొందరికి అసైన్డ్‌చేసిన భూమిలో కొన్నాళ్లగా క్రయవిక్రయాలు సాగాయి. మహబూబాబాద్ ప్రధాన రోడ్డు పక్కన బీపీసీఎల్ పెట్రోల్ బంకుకు 11 గుంటల స్థలాన్ని లీజ్ అగ్రిమెంట్‌తో అప్పటి రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఈ పెట్రోల్ బంకును కాస్తా 25ఏళ్ల క్రితమే కంపెనీ మూసివేసింది. అప్పటి నుంచి ఈస్థలం కూడా నిరు పయోగంగా ఉంటూవచ్చింది. 2011లో పట్టణంలో వివిధ సర్వే సర్వే నెంబర్‌లో ని ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు అప్పటి జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ ప్ర త్యేక చొరవతో స్పెషల్ డ్రైవ్ ప్రొగ్రాం కింద ముగ్గురు డిప్యూటీ కలెక్టర్‌ల నేతృత్వం లో సర్వేచేసి అతిపెద్ద హద్దురాళ్లను అమర్చారు. ఈ 121 సర్వే నెంబర్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలోనూ హద్దు రాళ్లను పాతారు. ఆ తర్వాత పలు ప్రాంతాల్లో హద్దు రాళ్లను తొలగించేసి అసైన్డ్ భూములను అమ్ముకున్నారు. దీనిని దళిత సంఘాలు అడ్డుకొని ప్రధాన రహదారి పక్కన ఉన్న అసైన్డ్ భూమిలో, పోరంబోకు స్థలంలో పేదలచే గుడిసెలు వేయించారు. అప్పటి రెవెన్యూ అధికారులు కేసులను పెట్టి పేదలను జైళ్లకు పంపించారు. ఇండ్ల స్థలాల పట్టాలిచ్చే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదంటూ భీష్మించి గుడిసెల్లో ఉన్నారు.

అప్పటి జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ సందర్శించి ఇండ్ల స్థలాల పట్టాలిస్తామని హామీని చ్చారు. వెంటనే ఆక్రమణదారులకు నోటీసులు అందజేసి ఖాళీగా ఉన్న భూమింతా పీవోటీ యాక్టు ద్వారా స్వాధీన పర్చుకోవాలని ఆర్డీవో, తహశీల్దార్‌ను ఆదేశించారు. అక్కడే కొంత కాలం పాటు ఉన్న పేదలకు కొన్నాళ్లకు పట్టాలిస్తామని నాటి తహసిల్దార్ హన్మంతరావు నమ్మబలికి గుడిసెలను ఖాళీ చేయించారు. ఈ భూమిని కాపాడుతామంటూ ప్రకటించారు. అప్పటికే ప్రధాన రహదారి పక్కన స్థలాన్ని కొనుగోలు చేసిన కొందరు కోర్టును ఆశ్రయించారు. చివరకు 121 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అంటూ న్యాయస్థానం తేల్చేసింది.

ఆక్రమణదారుల అడ్డంకులు... ప్రశ్నార్థకంగా అంబేద్కర్ భవన్‌కు స్థలం కేటాయింపు

సర్వే నెంబర్ 121లో క్రమేణా ఆక్రమణకు గురైన స్థలం పోను ఖాళీగా ఉన్న 1.06 ఎకరాల స్థలాన్ని 2016 సెప్టెంబర్ 29న అప్పటి తహశీల్దార్ ఉమారాణి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కేటాయించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి సర్వాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 62లోని ప్రభుత్వ భూమిలోకి మార్చేశారు. ఇక్కడి భూమిని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని సంకల్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే ఇటీవల అంబేద్కర్‌భవన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణానికి 20గుంటల విస్తీర్ణం కలిగిన పోరంబోకు స్థలాన్ని కేటాయించడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇంత కాలం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఎలాగోలా అడ్డదారుల్లోనైనా కాజేసేందుకు కొందరు తప్పుడు పద్ధతిలో రిజిస్ట్రేషన్‌లు చేసుకొన్నట్లు తెలిసింది. ఈ భూ వివాదంతో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనపర్చుకొని అంబేద్కర్ భవన్‌కు కేటాయించాలని దళిత సంఘాల జేఏసీ నాయకులు కోరుతున్నారు.

మహిళల అభివృద్ధితోనే సమాజ పురోగతి

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అన్నిరంగాల్లో పురోగతి సాధిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ స్పష్టం చేశారు. తమ కాళ్లపై తాము నిలబడి స్వయం ఉపాధిని పెంపొందించుకోవాల్సిన అవసరం మహిళలకు ఉందన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశం కల్పించేందుకు తనవంతు ప్రయత్నిం చేస్తానని హామీఇచ్చారు. హనుమకొండ డైట్‌కాలేజీలో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాఫ్ట్ మేళా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన క్రాఫ్ట్‌ను పరిశీలించి విద్యార్థుల్లోని సృజనాత్మ కతను చూసి ఆయన అబ్బురపడ్డారు. ఒక్కో విద్యార్థి తయారు చేసిన క్రాఫ్ట్‌వివరాలను తెలుసుకున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ నాయ కత్వంలో అన్ని రంగాల్లో సత్వర పురోభివృద్ధి సాగు తుందన్నారు. ఏ ఒక్కరిని విస్మరించకుండా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. విద్యార్థులు,యువత, కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వృత్తి కులాల వారు, మహిళలు అందరిని అభివృద్ధిబాటలో పయనిం చేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివ రించారు. ఈ కృషి ఫలితంగానే రాష్ట్రం అన్ని రం గాల్లో పురోగమిస్తుందన్నారు. తనకు ఈ క్రాఫ్ట్‌మేళా ఎంతో సంతృప్తి నిచ్చిందని తనవంతు సహకారం అం దిస్తానని, మరొకసారి ప్రత్యేకంగా వచ్చి కార్యక్రమం లో భాగస్వామ్యం అవుతానని హామీ ఇచ్చారు.

చంటి బిడ్డలతో చీఫ్ విప్ దాస్యం

చంటి బిడ్డలతో వచ్చి విద్య నేర్చుకుంటున్న యువతులను చూసి వినయ్‌భాస్కర్ సంతోషం వ్యక్తం చేశారు. ఎండాకాలమైనప్పటికీ పిల్లలతో పాటు వచ్చి చదువు నేర్చుకునేందుకు చూపెడుతున్న పట్టుదలను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నా రిని ఎత్తుకొని కాసేపు ఆడించారు. విద్యార్థుల వివరాలను, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

సమస్యలు విన్నవించిన విద్యార్థులు

ఈ సందర్భంగా విద్యార్థులు పలువురు తమకున్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా నేర్చుకున్న కోర్సు ఉపయోగపడే విధంగా స్వయం ఉపాధి అవకాశాలు గానీ, ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కానీ కల్పించేందుకు సహకరించాలని విన్నవించారు. దీనిపై ఆయన స్పందిస్తూ తన వంతు మేరకు ప్రయత్నం చేస్తానని మీ కృషిని ఆపకుండా పట్టుదలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. దాదాపు రెండు గంటల పాటు క్రాఫ్ట్ మేళాలో పాల్గొన్నారు. వారు ప్రదర్శించిన కళాత్మక వస్తువులను చూసి ఆనందపడ్డారు.

ఎంబ్రాయిడరీ, టైలరింగ్, బొమ్మలు, మగ్గం వర్క్, ఇతర చిన్న చిన్న అలంకరణ వస్తువులను ఆయన తిలకించారు. విద్యార్థులు ప్రదర్శించిన సంగీతం అందరిని అలరించింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, కార్పొరేటర్లు చెన్నం మధు, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మిర్యాలకార్ దేవేందర్, విద్యాసాగర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట : మేయర్ సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

క్రీడలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు.గురువారం ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ఇండోర్ స్టేడియంలో డీఎఫ్ఓ శంకర్ లింగం అధ్యక్షతన జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి పాల్గొని వివిధ క్రీడాంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పిల్లలకు మేయర్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొంది రాష్ట్ర సీఎంకప్ పోటీల్లో 9మంది పాల్గొనగా అందులో ఐదుగురు బాడ్మింటన్‌లో విజేతలుగా నిలచి నలుగురు సిల్వర్, ఒకరు బ్రొన్స్ మెడల్ సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయ, అంతర్జా తీయ స్థాయిలలో పథకా లు సాధించాలని మేయర్ కోరారు.

మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు బల్దియా పరిధిలోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల 4 నియోజకవర్గాల్లోని 4 మినీ స్టేడియంలను ఒక్కొక్కటి రూ. రూ.5కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు, ఇండోర్ స్టేడియంలో జూడో కోచ్‌ను కూడా నియమించామని, వచ్చే సమ్మర్ క్యాంప్ నాటికి స్విమ్మింగ్ పూల్, బాస్కెట్ బాల్, వాలీబాల్ అందుబాటులోకి తెస్తామని మేయర్ అన్నారు. పట్టణ ప్రగతి నిధులతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలు, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దఢత్వం తో పాటు మానసిక ధృఢత్వం కలుగుతుందని, చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు పిల్లల్లో క్రీడలపై ఆసక్తిని పెంచేవిధం గా క్రుష చేసినప్పుడే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రాణిస్తారన్నారు.

అనంతరం బాడ్మింటన్, ఖో ఖో, క్యారం, యోగ, జూడో, చెస్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు, పార్టీసిపేషన్ సర్టిఫికెట్లు మేయర్, కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, అర్‌డీఎఫ్ఓ పాపయ్య, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్ రవి,కోచ్‌లు శ్రీధర్, జన్ను సుజాత, సత్యం, రాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి : ఎంపీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినవిధంగా మండలంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీపీ మార్క సుమలత కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కొరకు మండల స్థాయి సమన్వయ సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. జూన 2 నుండి 22 వరకు జరిగే అన్ని శాఖల కార్యక్రమాలను ఒక పండుగలా జరపాలన్నారు. జెడ్పీటీసీ రాధిక రాజు మాట్లాడుతూ గ్రామస్థాయి అభివృద్ధి నివేదికలను తయారు చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శన కు ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీఓ చేతన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సతీష్, సర్పంచ్‌లు ఎం.యాదగిరి, మనోహర్ , రబియాబీ హుస్సేన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, డాక్టర్ స్పందన, ఏఈ నిశాంత్, ఏపీఓ రాజిరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి

ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల



నవతెలంగాణ-వరంగల్

భారతదేశ మల్లయో ధులపై బీజేపీ ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడడం హేయమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తూ అఖిలభారత మహిళా సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట్ ఐద్వా ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన ధర్నా కార్య క్రమం చేపట్టడం జరిగిందన్నారు. ధర్నా కార్యక్రమానికి రంగరాజు విజయ అధ్యక్షత వహించగా ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నళిగంటి రత్న మాల పాల్గొని మాట్లాడుతూ భారతదేశ కీర్తిని చాటి చెప్పిన రెజ్లర్స్‌పై బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడడం అత్యంత హేయమైన చర్య అన్నారు. దీనిని ఖండిస్తూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద దీక్షలు నిర్వహిస్తున్న రెజ్లర్లపై లాఠీచార్జి చేయడం దుర్మార్గంమైన చర్య అన్నారు. రెజ్లర్లు తమపై వేధింపులు జరిపిన బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలనే న్యాయమైన డిమాండ్ తో దీక్షలు నిర్వహించడం ప్రజా స్వామ్యయుతమైన దన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించిన వారిని లాఠీ చార్జి చేస్తారా కేసులు బనాయిస్తారానని ప్రశ్నించారు. మహిళలను భరతమాతగా పోల్చు తున్న ప్రధాని మోదీ ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించా లన్నారు. వెంటనే బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపీ బాధ్యతల్లో నుంచి తొలగించాలని ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని దోషిని కఠినంగా శిక్షించాలన్నారు. దేశవ్యాపితంగా ప్రజాసంఘాలు ఐక్యమై మహిళలపై వేధింపులకు పాల్పడుతున్న బీజేపీ కి గుణపాఠం చెబుతూ గద్దె దింపాలన్నారు ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో ఐద్వా రామన్న పేట్ ఏరియా కార్యదర్శి నల్ల రేణుక, సరిత, సంగీత రాజక్క, కోమల తదితరులు పాల్గొన్నారు.

మహాసభ కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంగెం మండల ఇంచార్జి బిర్రు గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో చలో హనుమకొండ మహాసభ కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ మాట్లాడుతూ జూన్ 4న సాయంత్రం 5 గంటలకు ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ఆడిటోరియ ప్రాంగణంలో జరుగు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేదలందరూ విచ్చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి సెడ్రిక్ మాదిగ, స్వామిమాదిగ, గుండేటి మల్లేష్‌మాదిగ,అనిల్ మాదిగ, భాస్కర్ మాదిగ,రమేష్ మాదిగ, కొర్నేలు మాదిగ,వీరేష్,సునీల్,యం డి అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరుతో దోపిడికి పాల్పడితే చర్యలు : సీఐ



నవతెలంగాణ-చెన్నారావుపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ట్రాన్స్‌పోర్ట్ గన్నీ సంచుల సమస్యల పైన రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని సంబంధిత ఏజెన్సీలు తగుచర్యలు తీసుకోవా లని నెక్కొండ సీఐ హతిరాం సూచించారు. బుధవారం మండల పరి ధిలోని ఎస్సై తోట మహేందర్ ఆధ్వ ర్యంలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ హతిరాం మాట్లాడుతూప్రైవేటు వాహనాలకు అనుమతి వున్నందున కొనుగోలు కేంద్రాల నుండి గిడ్డంగుల వద్దకు ధాన్యం తరలింపుకు సహకరించాలి అని తెలిపారు. రైతులు నేరుగా తమ సొంత వాహనాల ద్వారా ధాన్యం సెంటర్ల నుండి మిల్లులకు రవాణా చేసుకున్నట్లయితే రైతులకు నేరుగా చెల్లింపులు చేసుకునే అవకాశం ఉన్నదని చెప్పడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలులో 42 కిలోల కంటే ఎక్కువ తుకం వేయరాదని ఒకవేళ అలా ఎవరైనా వేస్తే తక్షణమే మా పోలీసులకి తెలియజేయాలని అన్నారు.

ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా ధాన్యాన్ని వాహనాల్లో త్వరగా దిగుమతి చేయాలని తరుగు పేరుతో దోపిడికి పాల్పడితే చర్యలు తప్పవని రాధాకృష్ణ మిల్లు యజమానికి సూచనలు చేశారు.

మున్సిపల్ కమీషనర్‌ని కలిసిన నాయకులు



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో లో నూతనంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్ బాషాని బీఆర్ఎస్ పార్టీ 64వడివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, 46 వ డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మండ లంలోని కటాక్షపుర్‌లో సర్దార్,హుస్సేన్ నాగయ్యపల్లి గ్రామంలో పోగుల సభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరకాల ప్రజల కోసం 24 గంటలు ఇంటి తలుపులుతెరచి ఉంటాయని ఎవరికి ఆపద వచ్చిన తనకు తెలియజేయాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులతో కలిసి నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఆత్మకూర్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు, ఉద్యమకారులు ఎండి బాబా (చిరంజీవి), సయ్యద్ హుస్సేన్, బిక్షపతి, లింగమూర్తి, షేక్ హుస్సేన్, వడ్డేపల్లి రాజేంద్ర బాబు, శ్రీనివాస్ రెడ్డి, మదాసి సజన్, మంద రామకష్ణ, షరీఫ్, వినయ్, వినయ్, విక్రం, కరీం, రాజు, ప్రశాంత్, నరసయ్య, రాజేందర్, మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

కొండా దంపతులపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఖబర్దార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ బుధవారం నిర్వహిం చిన కార్యకర్తల సమావేశంలో జరిగి న ఘర్షణకు కొండా దంపతులకు ఎలాంటి సంబంధం లేదని కొండ యువసేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల శివ అన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని శివనగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శివ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండ సురేఖను ఎర్రబెల్లి స్వర్ణ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన తర్వాత మర్యాదపూర్వకంగా కలవకపోవడం, బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆహ్వానించకపోవడంతో కొండ అభిమానులతో పాటు తూర్పు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు నాయకులు స్వర్ణ నిర్వహించిన కార్యక్రమానికి హాజరు కాలేదన్నారు. కానీ కొంతమంది నాయకులు పనిగట్టుకుని కొండా దంపతులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఉన్న కోవర్టులు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండ యువసేన నాయకులు ఎస్డి వసిం, బత్తుల వినోద్, ఎండి రాహులాల, జి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మాటేడు గ్రామ శివారులో బుధవారం రాత్రి బోలేరో వాహనం ఢీకొని కనుకుట్ల రవీందర్ అనే వ్యక్తి మృతిచెందడంతో ఆ కుటుంబానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఆదుకుంటామని కుటుంబానికి భరోసాఇచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, ఏజీపి ప్రవీణ్, రాజు, సర్పంచ్ వల్లపు శోభాయాకయ్య తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి పిలుపునిచ్చారుగురువారం పేరుమాండ్ల జగన్నాథం భవనంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రామ్మూర్తి హాజరై ప్రసంగించారు.జూన్ 5,6,7తేదీలో నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి మండల కేంద్రంలో జరిగే కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయశిక్షణ తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో మందుల యాకూబ్. మహేందర్, నాగిల్లి సురేష్, గాడిపెల్లి వెంకన్న, కిరణ్ పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాల ముంగిట బీసీలకు టోకరా

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముంగిట ప్రభుత్వం బీసీ కులాలకు రూ.లక్ష సా యం పేరుతో టోకరా వేస్తోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు తెలిపారు. నిజంగా ప్రభుత్వానికి బీసీలపట్ల ప్రేమ, చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఈ స్కీముని అన్ని బీసీ కులాలకు వర్తింపజేసి తమ నిజాయితీని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వస్తే తమ భవి ష్యత్తుకు భరోసా ఉంటుందని ఉద్యమించిన యువత ఆశలు ఆడియాశలయ్యా యన్నారు. దళితబంధు తరహాలో బీసీలకు కూడా రూ.10లక్షలతో బీసీ బంధు అందించాలని ఆందోళన చేస్తున్న బీసీయువతకు రూ.1లక్ష సాయం స్కీంఅయోమయంలో పడేసిందన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఈ స్కీమును కేవలం విశ్వబ్రాహ్మణ, కమ్మరి, కుమ్మరి, మేదరి లాంటి కొన్ని వత్తుల కులాలకే పరిమితం చేయడం బీసీల ఐక్యతను దెబ్బ తీయడమే అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

శాశ్వతంగా కాలువల మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కాకతీయ కాలంనాటి చెరువులు, కాలువల శాశ్వత మరమ్మత్తులు చేయాలని గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బయ్యారం చెరువు నుండి కోటగడ్డ, కొత్తపేట బ్రిడ్జి వరకు సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆనంద రావు కాలువలను పరిశీలించిన అనంతరంమాట్లాడుతూ బయ్యారం చెరువు కాలువల శాశ్వత మర్మతులు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాలువల పేరుమీద ప్రతి సంవత్సరం ఎప్పటికప్పుడు తాత్కాలికంగా పనులు చేస్తున్నారని, రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా చెరువు కాలువల శాశ్వత మరమ్మత్తులు చేసి రైతులకు సకాలంలో నీరు అందించే విధంగా కాలువల మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసారైనా కాలువల మరమ్మతులు శాశ్వతంగా చేపట్టకపోతే వ్యవసాయ కార్మిక రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఉద్యమిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పప్పుల వెంకటయ్య సిఐటియు నాయకులు భిక్షం, బల్లెం రవి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం క్యాంపెయిన్

నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను పెంచేందుకు లెక్చరర్లు నడుం బిగించారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రేమలత ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులుప్రభుత్వ కళాశాలలో చేరాలం టూ పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఇంటర్మీడియట్ పూర్తయి న విద్యార్థులను కలసి ప్రభుత్వ కళాశాలలోని సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరాలని సూచించారు. విద్యతో పాటు కాంపిటేటివ్ పరీక్షలకు ఉచితశిక్షణ, ఉపకారవేతనాలు, విశ్వవిద్యాలయం స్థాయిలో వచ్చిన గుర్తింపు తదితరాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు టి.వెంకన్న, లక్ష్మ, యాకూబ్ వెంకట్ రెడ్డి, వీరన్న, రవి, ఉదయ్, ఉప్పలయ్యలు పాల్గొన్నారు.

దాడి ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీ ఇందిరానగర్ తండాకు చెందిన భూక్య రమేష్, అతని స్నేహితుడు బొమ్మ కంటి రాకేష్ అనే వ్యక్తి ఇద్దరు కలిసి అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ రామచంద్రు, అతని తమ్ముడైన ఇస్లావత్ విజయ్‌లను కత్తితో గాయం చేసి రాయితో కొట్టి గాయపరిచి నట్లు తెలిపారు. రామచంద్రు కుమారుడు ఇస్లావత్ ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

కార్మిక హక్కులను కాపాడుకుంటాం : బొడ్డు వెంకన్న

నవతెలంగాణ-మరిపెడ



ఐక్య ఉద్యమాలతో కార్మిక హక్కులనుకాపాడుకుంటామని భవన నిర్మాణ వలస కార్మిక సంఘం(సిఐటియు-అనుబంధం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బొడ్డు వెంకన్న అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రాలలో సిఐటియు 53వ వార్షికోత్సవం సందర్భంగా భవన నిర్మాణ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా ఉప్పలయ్యతో కలిసి కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ 1970 సంవత్సరంలో కార్మిక రంగంగా సిఐటియు ఆవిర్భవించిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు సిఐటియు కార్మిక సంఘంలో 54 రంగాలకు ప్రతినిధిగా ఉంటూ కార్మిక పక్షాన పోరాడుతుందన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న సిఐటియును కాపాడుకోవాలని ఆయన కార్మిక రంగానికి పిలుపునిచ్చారు. భవననిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ధరావత్ వెంకన్న, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరన్న, భద్రు, వెంకన్న, చందు, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు కొమ్ముకాస్తున్న ఎంఈఒపై చర్య తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



కురవి మండలంలోని అనుమతులు లేకున్నా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలకు అండగా ఉంటున్న ఎంఈఒ పూల్‌చంద్‌పై చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు వీరెందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో మధు మాట్లాడారు. కురవి మండలంలో ప్రవేటు పాఠశాలల ఇష్టారాజ్యం నడుస్తుందన్నారు. తమ ఇష్టా రీతిగా ఫీజులు పెంచుతున్నా ఎంఈఒ చర్యలు తీసుకోకుండా ప్రవేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్నారన్నారు. దానితో పాటు ప్రవేట్ పాఠశాలలు రెన్యువల్ చేయించకుండా నడిపిస్తున్నారని ఎంఈఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినా స్పందించడం లేదన్నారు. కనీసంఎలాంటి చర్యకు పూనుకోకుండా తన ఇష్టారీతిగా వ్యవహరి స్తున్నారన్నారు. ఎంఈఒ అండదండలతో ప్రవేట్ పాఠశాలలు ఇష్టారితీగా ఫీజులు పెంచుకుంటూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.

తక్షణమే ఎంఈఒ పూల్‌చంద్‌ను సస్పెండ్ చేయాలని, లేని యెడల కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చారించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, మండల కార్యదర్శి మురళి, నాయకులు వాసు, వెంకటేష్ , మహేష్, వంశీలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన పెరుమాండ్ల మల్లయ్య మతి చెందగా ఆయన భౌతిక కాయానికి డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్‌లు పూలమాలవేసి నివాళలర్పించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోనికని జ్యోతి-శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్, వార్డు సభ్యులు ఆవుల ఉప్పలయ్య, పోతరాజు సుమలత-శ్రీశైలం, అరిపెల్లి శ్రీను, మద్దెల జయమ్మ, డైరెక్టర్ పీఏసీఎస్ డైరెక్టర్ బెల్లి, ఎస్ఎంసీ చైర్మన్ బంధు రాములు, తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-బయ్యారం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం రోజున రైతు వేదికల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కె.శశాంక రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 3 వ తేదీన రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రైతు వేదికలలో జరుగు కార్యక్రమాల ఏర్పాట్లను జెడ్పీ చైర్మన్ అంగోత్ బిందుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతు వేదికలలో ప్రతి రైతు వేదికను తోరణాలతో అలంకరించి కొబ్బరి ఆకులతో అలంకరించాలన్నారు. వేసవి కాలం దష్ట్యా అన్ని రైతు వేదికల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రైతు వేదికలో ఏర్పాట్లను ఏఈఓలను అడిగి తెలుసుకున్నారు. ఆ రోజున భోజనాల ఏర్పాట్లు చేసే స్థలాలను పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధికారి చత్రునాయక్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారి రాంజీనాయక్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ తాత గణేష్, సర్పంచ్ దనసరి కోటమ్మ, స్వరూప, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబా, ఎంపీఓ వెంకట రమణ, తహసీల్దార్ రమేష్, ఎంపిడివో వేంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యాన్ని తరలించాలని రహదారిపై రైతుల నిరసన

నవతెలంగాణ-నెల్లికుదురు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన రైతుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి తరలించి మాకు న్యాయం చేయాలని రోడ్డుపై ధాన్యం బస్తాలతో బైఠాయించి రాస్తారోకో నిరసన కార్యక్రమా న్ని రైతులు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మంగమ్మ వెంకటయ్య తోపాటు కొంతమంది రైతులు ధాన్యాన్ని తొందరగా తరలించాలని డిమాండ్ చేశారు. ఎస్సై క్రాంతికిరణ్ విషయం తెలుసుకొని రోడ్డుపై బైఠాయించిన రైతులతో మాట్లాడి ప్రయాణికులకు ఇబ్బందికి గురి చేయవద్దని మీ సమస్య పరిష్కారం అయ్యేందుకు సహకరిస్తానని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసేందుకు సంబంధిత అధికారులకు తెలియజేసి మీ సమస్య పరిష్కారమయ్యే దిశకు తీసుకొస్తానని వారికి హామీ ఇచ్చి రోడ్డుపై బైఠాయించిన వారికి నచ్చజెప్పి నిరసన కార్యక్రమాన్ని శాంతింపచేశారు.

అనంతరం మహబూబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్ రాజ్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి చేరుకొని రైతులతో మాట్లాడి మీ సమస్య తొందరగా పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10 రోజులలోనే అందరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మీకు న్యాయం అయ్యే విధంగా సహకరించేం దుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ మధ్యలో వర్షాలు రావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మిల్లర్లు కూడా సహకరించాలని వారికి తగు సూచనలు కూడా చేశామన్నారు. నిర్వాహకులను ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్



సమస్యను తెలుసుకొని కొనుగోలు కేంద్రాల వద్దకు చేరుకొని రైతులతో ఆయన మాట్లాడారు రైతులకు న్యాయం చేయాలని, రైతులను ఇబ్బందులు పాలు చేయవద్దని, దీనికి స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని, కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు తదితరులు ఉన్నారు.

విప్లవోద్యమంలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుందాం



నవతెలంగాణ-గార్ల

సమా సమాజ నిర్మాణానికి విప్లవ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు ప్రజల గుండెల్లో అజరామరంగా నిలుస్తారని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఎన్‌డి సీనియర్ నాయకులు జడ మల్లయ్య 11వ వర్ధంతిని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టపల్లి వీరభద్రం అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ మల్లయ్య చిన్నతనం నుండే విప్లవ రాజకీయాలకు ఆకర్షి తుడై గోపాలపురం ప్రాంతంలో ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో ప్రజలను అంటిపెట్టుకొని రైతాంగవ్యవసాయ కూలీల మెరుగైన జీవితాల కోసం పోరాటాలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబాన్ని, తన అనుచరులను, పార్టీని, శత్రువులు అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిన మల్లయ్య ధైర్యంగా నిలబడ్డారన్నారు.

ప్రజా పోరాటాలలో భాగంగా తునికాకు రేట్ల పెంపుదల కోసం అందోళనకు వెళుతున్న ఎన్‌డీ కార్యకర్తలు లారీ బోల్తా పడి మరణించారని వారిని స్మరించుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు కొనసాగిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోగా వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని నేటికీ వారిసమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం ఏ మాత్రం కూడా చిత్తశుద్దినిలేదని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీరును విమర్శించారు. ఈ తొమ్మిదేళ్లలో అమలు చేయని వాగ్దానాలను ఎన్నికలకు ముందు అమలు చేస్తామని మాట్లాడుతూ మరోసారి ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఈ కుట్రలను ప్రజలను గమనించాలని కోరారు. ముందుగా మల్లయ్య స్థూపం వద్ద పూల మాలలతో ఘనంగా నివాళలర్పించి జెండాను ఎగు రవేశారు. అనంతరం గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సభలో ఎన్‌డీ మండల కార్యదర్శి జి.సక్రు, పీవైఎల్‌జిల్లా కార్యదర్శి గణేష్, సక్రు,మాన్య, భద్రాజీ, గోగ్య, జి.మాధవ రావు, వెంకన్న , కొండల్ రావు, వి.కొండయ్య, భద్రయ్య, నవీన్,జగన్, కాంతా రావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్‌తో దళిత మహిళ నిరసన

నవతెలంగాణ-చిన్నగూడూరు

డబుల్ బెడ్ రూం ఇండ్లకు తన భూమిని లాక్కున్నారని దళిత మహిళ పెట్రోల్‌తో నిరసన తెలిపిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితురాలు మద్దెల యాదమ్మ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం నుంచి జయ్యారం వెళ్లే ప్రధాన రహదారి (సబ్ స్టేషన్ పక్కన) ఉన్న పట్టా సాగుభూమి సర్వేనెంబర్129ని అధికారులు, ప్రజాప్రతినిధులు లాక్కోని అక్రమంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల కట్టడాలు నిర్మిస్తున్నారని దళిత బాధితురాలు ఆరోపించారు. నాకు 6.20 గుంటల అసైన్డ్ భూమి ఉందన్నారు. 30 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్నానని తెలిపింది. కొత్తగా పట్టాపాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు కొత్త పట్టా పాస్ పుస్తకం మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు ఎకరం భూమిని నా భర్త జ్ఞాపకార్థంగా విరాళంగా ఇచ్చారని తెలిపింది. నా కుమారుడు మద్దెల రవి ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ తండ్రి బతికున్నంత కాలం దూరంగా ఉన్నాడని బతికున్న నన్ను కూడా పట్టించుకోవడం లేదన్నారు. నా కుమారుడికి రూ.10 లక్షలు ఇచ్చి కొన్నామంటూ స్థానిక లీడర్లు



చెబుతున్నారని తెలిపారు. ఆయనతో మంచితనంతో ఉంటూ తన పేరున ఉన్న భూమిని నాప్రమేయం లేకుండా ఎలా కొంటారంటూ బాధితురాలు ఆవేదనను తెలిపింది. తహశీల్దార్, కలెక్టర్‌లకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

టీవీకేఎస్ జిల్లా అధ్యక్షులు మండ రాజన్న



నవతెలంగాణ-బయ్యారం

కుస్తీ మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ భారత క్రీడా సమాఖ్య అధ్యక్షులు బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో వెంటనే అరెస్టు చేయాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..గత నాలుగు రోజులుగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న కుస్తీ మల్లయోధులపై బీజేపీ ప్రభుత్వం అండతో పోలీసులను ఉసిగొలిపి ఆక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో మహిళలకు జరిగిన అన్యాయాన్ని నిరసన తెలిపే హక్కు వారికి లేదా అని ప్రశ్నించారు. ఎంతో కష్టపడి కుస్తీ మల్ల యోధులు దేశ ప్రతిష్టను కాపాడితే వారికి అండగా ఉండవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇదే పరిస్థితి కొనసాగితే ఢిల్లీ నుండి గల్లీ వరకు ఉద్యమం జరుగుతుందని వారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి తోడుసు యాదగిరి, వెన్ను మోహన్, డి.పెంటయ్య, అప్పయ్య, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాపయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని జగ్గుతండాలోని కోమిరే పాపయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో గురువారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ వారి ఇంటికి వెళ్ళి కీర్తి శేషులు కొమిరే పాపయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, భావ్‌సింగ్, డెరంగుల సమ్మయ్య, ధరంసోత్ కిషన్, ధరంసోత్ టిల్లు, బానోత్ మంత్రియా తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు



బీఆర్ఎస్ నాయకడు హెచ్. వెంకన్న కుమార్తె మనీషా-కృష్ణం రాజుల వివా హానికి ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పంపించిన పట్టు వస్త్రాలను నూతన వధూవరులకు గురువారం అందించినట్లు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్‌యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ కార్యకర్తలను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కంటికి రెప్పలా కాపాడుకుంటాడని ఏఆపద వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ముందుకు నడుస్తున్నాడన్నారు మండల కేంద్రంలో ఈరోజు నూతన వధూవరులు వివాహం చేసుకున్న సందర్భంగా వారికి నూతన పట్టువస్త్రాలను ఎమ్మెల్యే శంకర్ నాయక్ పంపించిన పట్టు వస్త్రాలను కార్యకర్తలతో కలిసి అందజేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి హెచ్చు అశ్విన్, సోషల్ మీడియా వారియర్స్ ఏడ్ల మహేష్, వెంకన్న, ఉపేందర్, సంజీవ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని తరలించడంలో కేసీఆర్ విఫలం

కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



ఆరు కాలం కష్టపడి ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకు వస్తే ధాన్యాన్ని తరలించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ నెల్లికుదురు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని నేటి వరకు తరలించకపోవడం విచారకరమన్నారు.రైతులందరూ ఏకమై ప్రభుత్వాలపై తిరగబడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కనీసం ఈ ప్రాంత ప్రజాప్రతిని ధులు, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇలా రైతులను ఇబ్బందుల పాలు చేస్తే రైతులందరూ కలిసి ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అనంతరం ఓ పెళ్లి కార్యక్రమానికి హాజరై నూత న వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ హెచ్.వెం కటేశ్వర్లు, మండల అధికార ప్రతినిధి కుమ్మరిగొట్ల మౌనేందర్, మాజీ ఎంపీటీసీ నరేష్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వారిపల్లి పూర్ణ గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, నాయకులు అజ్జు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-పెద్దవంగర



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. గురువారం మండలంలోని అవుతాపురం, పెద్దవంగర రైతు వేదికలను తొర్రూరు ఆర్డీవో రమేష్‌తో కలిసి సందర్శించారు. దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 22వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 3వ తేదీన జరిగే తెలంగాణ రైతు దినోత్సవానికి, రైతు వేదికలను మామిడి తోరణాలు, విద్యుత్ కాంతులతో అద్భుతంగా అలంకరించాలని చెప్పారు. ఒక్కోరోజు ఒక్కో అంశంపై ఉత్సవాలను నిర్వహించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో వైభవోపేతంగా వేడుకలను నిర్వహించాలని అధికారులకు సూచించారు.

అనంతరం అవుతాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధాన్యం లోడింగ్ కాకపోవడం పట్ల కొనుగోలు కేంద్రం నిర్వాహకుడితో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. రెండు రోజుల్లోగా ధాన్యాన్ని మిల్లర్లకు తరలించి, కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, ఏఈఓలు యశస్విని, కాటమరాజు, పీఎస్‌లు తాజుద్దీన్,వెంకన్న పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు... ముగ్గురు మృతి

నవతెలంగాణ- దంతాలపల్లి

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన ఘటన తిరుపతి, శ్రీకాళహస్తి ప్రధాన రహదారిపై గురువారం ఉదయం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన నెమ్మది అశోక్ వారి మేనకోడలు పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి శ్రీకాళహస్తికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు , కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నెమ్మది వెంకటమ్మ(60), కుమారుడు నెమ్మది అశోక్ (32), సన్విత్‌క్షర(5)లు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

దోపిడి లేని సమాజం కోసం యువత ఉద్యమించాలి

నవతెలంగాణ-గార్ల



సకల సంపదలు కలిగిన భారతదేశాన్ని విదేశీ సామ్రాజ్యవాదులు, బహుళ జాతి కంపెనీలు దోపిడీ చేస్తున్నాయని ఆ దోపిడికి వ్యతిరేకంగా దోపిడి లేని నవ సమాజం కోసం యువత ఉద్యమించాలని పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఇర్రి రవి అన్నారు. న్యూడెమోక్రసీ పార్టీ కార్యాల యంలో గోసు బజారయ్యా అధ్యక్షతన గురువారం ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడిచే బీజేపి ప్రభుత్వం మా పాలనలో అచ్చేధిన్ ఉంటుందని చెప్పిన మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. జూన్ 5,6 తేదీలలో ఖమ్మంలో పీవైఎల్ అధ్వర్యంలో జరిగే రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని, 5న జరిగే ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు లింగ్య, సందీప్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు



జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ అవతరణ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ సింగారపు కుమార్, సిఐ సత్యనారాయణ, ఎస్సై సతీష్.అన్ని డిపార్ట్మెంట్ల ఆఫీసర్లతో ప్రజా ప్రతినిధులతో దశాబ్ది ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధిపై పట్టణంలో చర్చ జరగాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పట్టణాల్లో, గ్రామాల్లో వేగంగా అభివద్ధి జరిగిందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్తు, రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో త్రాగునీరు, సాగునీరు సమస్యలు లేవన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో అభివద్ధి కండ్లకు కట్టేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. దశాబ్ది ఉత్సవాలను పండగలా నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, సీనియర్ అసిస్టెంట్ కట్టస్వామి, రాజయ్య, రాజు, శ్రావణ్, కనకరాజు, రాంబాయి, బిల్ కలెక్టర్లు, బంధు విజయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఒకరి అరెస్ట్

నవతెలంగాణ-నెల్లికుదురు

గత నెలలో గంజాయి కేసులో నమోదైన ఏ-1లో నిందితుడు జాటోత్ సునీల్ పరారీలో ఉండగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తోరూర్ సిఐ సత్యనారాయణ తెలిపారు నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్సై కనుకుల క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో గంజాయి కేసు నమోదు కాగా, అందులో పరారీలో వున్న ఎ-1 నిందితుడు జాటోతు సునీల్ కుమార్(29) బోటిమేద తండా అతడిని తన ఇంటి వద్ద తొర్రూరు సీఐ సత్యనారాయణ అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.6 లక్షల విలువ గల 30కేజీల గంజాయిని స్వాధీన పరచుకొని గురువారం అతనిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, పోలీసులు తెలిపారు ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుల్ రమా పోలీసు సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
భూపాలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం 2 జూన్ 2023
6

అరకొర సౌకర్యాల నడుమ బడిబాట

ఎస్టియు టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, సతీష్





నవతెలంగాణ- ములుగు

ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర సౌకర్యాల నడుమ బడిబాటను ప్రభుత్వం నిర్వహించబోతుందని ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ లు ఆరోపించారు. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చాలా పాఠశాలల్లో విద్యార్థుల కొరకు మరుగుదొడ్లు లేకుండా ఉన్నాయనీ,త్రాగునీటి సౌకర్యం లేదనీ,తరగతులకు సరిపడా తరగతి గదులు గాని ఉపాధ్యాయులు కానీ లేకుండా పాఠశాలలు నిర్వహించబడుతున్నాయన్నారు. మండల, జిల్లాస్థాయిలో పర్యవేక్షణ అధికారుల కొరత ఎక్కువగా ఉన్నదనీ, ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం బడిబాట పేరుతో ఉపాధ్యాయులను గ్రామాల్లో పర్యటించాలని, గడపగడపకు వెళ్లి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పుకోవాలని ఆదేశిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అసౌకర్యాల గురించి, ఉపాధ్యాయుల కొరత గురించి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశ్నలతో ఉపాధ్యాయులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వము పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలను కల్పించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి అదే విధంగా ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బందిని కూడా నియమించి అక్కరకు రాని పథకాలను, కార్యక్రమాలను ఉపాధ్యాయులకు అందించి బోధనా కార్యక్రమాలకు విఘాతం కలిగించకుండా విద్యార్థులకు బోధించే విషయంలో ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇచ్చి, ప్రతి విద్యార్థి తన తరగతి పూర్తయ్యేసరికి నేర్చుకోవాల్సిన అంశాలను నేర్చుకునే విధంగా ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇవ్వాలని ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్ లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో డిప్యుటేషన్ పేరుతో ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు పంపించడం వలన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు కొన్ని విషయాలలో నష్టపోవాల్సి వస్తుందన్నారు. కనుక ఉపాధ్యాయులను డిప్యుటేషన్ పై పంపించకుండా ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించి పాఠశాలల సక్రమ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.



ఎవరికోసం ఈ దశాబ్ది ఉత్సవాలు

బీఎస్పీ జిల్లా ఇన్చార్జి బొట్ల కార్తిక్

నవతెలంగాణ -ములుగు

దశాబ్ది ఉత్సవాలు ఎవరికోసం నిర్వహిస్తున్నారని బీఎస్పీ జిల్లా ఇన్చార్జి బొట్ల కార్తీక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు శనగాపు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఎస్పీ ములుగు జిల్లా ఇన్చార్జ్ బొట్ల కార్తిక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రమంతా దుఃఖాల్లో ఉండగా దశాబ్ది ఉత్సవాలకు పిలుపునివ్వడం ఇది బాధాకరమని అన్నారు. నేడు ఇంటర్ విద్య ప్రారంభోత్సవం అని ప్రకటన చేసిన రోజు ములుగు జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు తాళాలు వేసి ఉన్నా యనీ, ఎందుకని అడగగా గురుకులాలకి శాశ్వత భవనాలు లేకపోవడం వల్ల ప్రైవేట్ భవనాల్లో నడిపిస్తున్నామని వాటికి సరైన సమయంలో కిరాయిలు చెల్లించకపోవడం వల్ల ఓనర్లు తాళాలు వేయడం జరిగిందని స్థానికులు తెలపడం జరిగిందని కార్తిక్ అన్నారు. ఒకపక్క రేపటి భావితరాలైనటువంటి విద్యార్థులకు విద్య అందించే పరిస్థితులలో ఈ ప్రభుత్వం లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో దశాబ్ది ఉత్సవాల పేరిట వందల కోట్ల ప్రభుత్వ ధనాన్ని ఇది సిగ్గుమాలిన చర్య అన్నారు. పాలకవర్గాలకు ఎలాంటి పట్టింపు ఉండదు అనడానికి నేడు ములుగు సాంఘిక సంక్షేమ కళాశాలకు తాళాలు వేసి ఉండటమే నిదర్శనం అన్నారు. వెంటనే గురుకులాలకు శాశ్వత భవనాలు కట్టించాలనీ డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక రాజశేఖర్ వర్మ, ములుగు నియోజకవర్గ అధ్యక్షులు వేంపల్లి వీరస్వామి, జిల్లా నాయకులు పసులాది ముఖేష్, అసెంబ్లీ నాయకులు జన్ను శ్రీకాంత్, ములుగు పట్టణ అధ్యక్షులు రఘువీర్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన చిక్కుల స్వామి రాధ ల కుమారుడి వివాహం ఇటీవలే జరగగా వధువును కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గురువారం ఆశీర్వదించారు. ఇదే గ్రామానికి చెందిన తాటి కొండ రాజమౌళి అరుణ ల చెల్ల కూతురి వివాహానికి హాజరై నూతన వదు వరులను ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,స్థానిక సర్పంచ్ గండి కల్యన కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బిజేపి, కాంగ్రెస్‌తో రాష్ట్రానికి మేలు జరుగదు....

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



దశాబ్దాల తెలంగాణ ప్రజల పోరాటాలు, అమరుల త్యాగం, ప్రజా సమైక్య పోరాటాలు ఫలితంగా, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామే తప్ప, బిజేపి, కాంగ్రెస్ పార్టీలతో రాష్ట్రానికి ఏ మేలు జరగదని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బెలిదే వెంకన్న అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. తొలుత సీఎం సహయనిధి ద్వారా 50మంది లబ్ధిదారులకు రూ. 20 లక్షల విలువైన చెక్కులను అందించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట 21 రోజులు ప్రజలందరి భాగ స్వామ్యంతో ఘనంగా పండుగ వాతావరణంలో, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉత్స వాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 2, 2014 తెలంగాణ ప్రజల కల సాకారమైందని, 29వ రాష్ట్రంగా దేశంలో అవతరించి, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిం దని 9 ఏండ్లుగా ప్రజా ఆశీర్వాదంతో కేసీఆర్ సీఎంగా కొనసాగుతున్నారని, 9ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండమైన ప్రగతి, అభివద్ధిని సాధించిందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు విస్మయం పొందే విధంగా దేశానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. తెలం గాణ సాధించిన విజయాలు, అభివద్ధిని ప్రజల్లోకి తీసు కెళ్లాల్సిన అవసరమున్నదని, ఇతర రాష్ట్రాలలో పోలిస్తే ఏయే రంగాలలో ప్రగతి సాధించామని చెప్పుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తూ, నిధులు వెచ్చించి పేద ప్రజలకు తోడుగా ఆసరాగా ఉందని అన్నారు. వ్యవసాయాన్ని పండగ చేసి, రైతుబంధుతో 63 లక్షల మంది రైతులకు 70వేల కోట్ల పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నదని, రైతు బీమా కింద ఐదు లక్షలు, అంతేగాక 24 గంటలు ఉచిత కరెంటు, రెండు పర్యాయాలు రైతులు తీసుకున్న రుణాలు లక్షలోపు పంట రుణాలు మాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేశంలోనే అత్యధికంగా 3 కోట్ల టన్నుల వరి ధాన్యం పండించే రాష్ట్రమని విప్లవా త్మక గొప్ప పేరును సంపాదించిందన్నారు. భూగర్భ జలా లు ఘనణీయంగా పెరిగాయని, 3ఏం డ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు, అసంపూర్తి ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని, మిషన్ భగీరథతో చెరువులు, కుంటలు, బాగు చేస్తే వర్షాలు కురుస్తున్నాయన్నారు. మిషన్ భగీ రథ ద్వారా రక్షిత మంచినీరు అందిస్తున్న ఏకైక ప్రభుత్వమని కేంద్ర మే కితాబు ఇచ్చిందని గుర్తు చేశారు. ఏడాదికి దాదాపుగా 12 వేల కోట్లు వెచ్చిస్తు సుమారు 40లక్షల ఆసరా పెన్ష న్లు ఇస్తున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య,1001 గురుకుల పాఠశాలలో నెలకొల్పామని, వైద్య విధానంలో 33 జిల్లా కేంద్రాలలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసుకోబోతు న్నామని అన్నారు. సాధించిన ప్రగతిని రాజకీయం కోసం విమర్శలు చేస్తూ, ప్రభుత్వాన్ని, పార్టీని అప్రతిష్టకులు చేసే పనిలో ఉన్నారని తద్వారా ఒరిగేదేమీ లేదన్నారు. బిజేపి విభజన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, అస్తిత్వాన్ని, అభివద్ధిని కాంక్షించే పార్టీయని, కెసిఆర్ నాయకత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, పీఏసీఎస్ ఛైర్మన్ కర్ణాకర్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, సీనియర్ నాయకులు బూర్ల శంకర్, నీల గట్టయ్య, యువసేన నాయకులు నీల సోమన్న, నాగరాజు, హఫీజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి : డీఈఓ

నవతెలంగాణ - ములుగు



రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా లోని అన్ని ప్రభుత్వ , స్థానిక సంస్థల, కేజీబీవీ, టిఎస్ఎంఎస్, సంక్షేమ పాఠశాల లలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఈనెల 2 నుండి 22 వరకు ఘనంగా నిర్వహిం చాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ మన ఊరు మన బడి ద్వారా 125 పాఠశాలలో మౌళిక సదుపాయాల గురించి వారి తల్లి దండ్రులకు చెప్పాలన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని కోరారు. మన ఊరు మన బడి పథకం క్రింద పూర్తి అయిన పాఠశాలలను ప్రారంభం చేయాలన్నారు. నేడు అన్ని పాఠశాల లలో మండల విద్యా వనరుల కేంద్రంలో, భవిత కేంద్రం లో తల్లి దండ్రుల, ప్రజా ప్రతినిధులు సమక్షంలో జాతీయ పతాకావిష్కరణ చేయాలనీ, అనంతరం తెలంగాణ అమరుల త్యాగం గురించి, రాష్ట్ర అవతరణ గురించి,తెలియచేయాలని అన్నారు. ఈనెల 11 న పౌర సంబంధ శాఖ నిర్వహించే కవి సమ్మేళనం లో ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు. 14 న జిల్లా స్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రగతిని తెలిపే ప్రాజెక్ట్ నమూనా ల తయారీ, ప్రదర్శన,15 న జంగాల పల్లి నుండి రామప్ప దేవాలయం వరకు 10 కిలో మీటర్లు తెలంగాణ ప్రగతి యాత్ర, దీనిలో 100 మంది ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు. 16 న మండల పరిధిలో విద్యార్థులకు ఉపన్యాస , వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహణ 19 న జిల్లా స్థాయిలో విద్యార్థులకు,ఉపన్యాస వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తారనీ, 20న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో విద్యా దినోత్సవం నిర్వహిస్తారన్నారు. గ్రామ స్థాయిలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు గ్రామ వీధులలో తిరుగుతూ పాఠశాల కార్యక్రమానికి గ్రామ పెద్దలను, ప్రజా ప్రతినిధులను, దాతలను, తల్లి తండ్రులను ఆహ్వానిస్తారన్నారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేసి రాష్ట్ర ప్రగతిని నివేదిస్తారు. మన ఊరు మన బడి బడులను, గ్రంథాలయాలు, డిజిటల్ బోర్డ్ లను ప్రారంభం చేస్తారన్నారు. ఇదే రోజున జిల్లా కేంద్రం లో విద్యార్థుల చేత నగర కూడలి వద్ద ఫ్లాష్ మొబ్ నిర్వ హిస్తారని, సాయంత్రం జరిగే కార్యక్రమం లో జిల్లా ప్రజా ప్రతినిధుల, అధికారుల, చేత 10 జిపిఏ సాధించిన పదవ తరగతి విద్యార్థులకు సన్మానం,ఉపన్యాస, వ్యాస రచన విజేతలకు సత్కారం,10 మంది ప్రధానోపాధ్యాయులు 15 మంది ఉపాధ్యాయులకు సన్మానం,5 గురి తల్లి తండ్రుల కు, ఉత్తమ యాజ మాన్య కమిటీ లకు, దాతలకు సన్మానం చేస్తారన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల విద్యాశాఖ సమన్వయ కర్త బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల, గ్రామ,మండల, జిల్లా స్థాయిలో జరిగే ప్రతీ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దశాబ్ది వేడుకల నివేదిక మండల స్థాయి లో రూపొందించి జిల్లా విద్యాశాఖ కు పంపించాలని కోరారు. డిసిఐబి కార్యదర్శి విజయమ్మ,ఎంఈఓ లు శ్రీనివాసులు, సురేందర్, రాజేశ్,సాంబయ్య, దివాకర్,వెంకటేశ్వర్లు,, సమగ్ర శిక్ష సమన్వయ కర్త లు సాంబయ్య,రాజు, రమాదేవి, డిఎస్ఓ జయదేవ్, యాసం విక్రమ్ పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలన సీపీఐఎం నిరసన

నవతెలంగాణ-జనగామ

పేదల పక్షాన పోరాడుతున్న సిపిఐఎం నాయకులపై పోరాటంలో పాల్గొన్న పేదలపై పోలీసులు మోపిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. గురువారం జనగామ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డుల పట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. బచ్చన్నపేట మండలంలో సిపిఎం నేతలపై పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జనగామ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా రాపర్తి రాజు.పాల్గొని మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేశారని తమనాయకులపై పేదలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. వారని విడుదల చేయాలన్నారు.భూ కబ్జాదారుల కొమ్ముకాస్తున్న వారిపై సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని పేదలకు పంచేవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి భూక్య చందు నాయక్ ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు పల్లెల లలిత నాయకులు దడిగ సందీప్ వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్ ఎండి మున్నీర్ చిదిరాల ఉపేందర్ గంగరబోయిన మల్లేష్ ఎర్ర రజిత రాజ్ ఎండి నాజియా భాగ్య తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ముస్తాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్తు రంగులతో మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ముస్తాబంది. ఈ సందర్భంగా సిబికిరణ్, ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు విద్యుత్తు రంగుల కాంతులతో పోలీస్‌స్టేషన్‌ను అలంకరించినట్టు వారు తెలిపారు.

బడిబాట సన్నాహక సంసిద్ధతా సమావేశము

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బడిబాట సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూపారాణి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల ను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. క్రమశిక్షణ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను బోధించుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,కార్యదర్శి ,వార్డ్ మెంబర్లు ,ఎస్ఎంసి చైర్ పర్సన్ ఎస్ఎంసి సభ్యులతోపాటు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ
భూపాలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం 02 జూన్ 2023

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రాత్రి పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. రైతులకు సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం లారీల సమస్య గురించి లారీ అసోసియేషన్ వారితో మాట్లాడారు. సాధ్యమైనంత వరకు సహకరించాలని కోరారు. చైర్మన్ వెంట బీఆర్ ఎస్ నాయకులు దబ్బెట రవీందర్, సిబ్బంది రైతులు ఉన్నారు

బీఆర్ఎస్ నాయకుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహారాష్ట్ర సిరోంచ ఫంక్షన్ హాల్‌లో మహేష్ కవిత వివాహం, మహాదేవపూర్ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎం మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, పార్టీ మహిళ అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, సూరారం సర్పంచ్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, రాజిరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలోనే పండుగలకు గుర్తింపు : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించుకునే పండుగలకు తెలంగాణలోనే ప్రత్యేక గుర్తింపు ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని శాతాపురం ఎక్స్ రోడ్డు ను శివ కేసరి పోరుగా నామకరణం చేస్తూ ఏర్పాటు చేసిన బొడ్రా యి ప్రతిష్టాపన కార్యక్రమంతో పాటు ఆంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో మంత్రి ఎర్రబెల్లి పాల్గొని బోనమెత్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లా డుతూ శాతాపురం ఎక్స్ రోడ్డును శివకేసరి పూర్ గా నామ కరణం చేయడం అభినందనీయమన్నారు. శివ కేసరి పూర్ లో నిర్మించిన ఆలయాలన్నింటిని అభివద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,జెడ్పి ఫ్లోర్ లీడర్ పుష్పఉ్కరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, శాతాపురం 8వ వార్డు సభ్యులు ఐలేని యాకం రెడ్డి, బొడ్రాయి ప్రతిష్టాపన నిర్వహణ కమిటీ సభ్యులు లోనే శ్రీనివాస్, గన్న శ్రీనివాస్, గన్న నరసింహ, ఐలోని రాములు, లాకావత్ శ్రీనివాస్, లకావత్ దివాకర్, లకావత్ దేశ, బానోత్ యాకూబ్, లకావత్ శంకర్, లాకావత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



నేడు(జూన్ 2న) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉదయం 8-50 గంటల నుండి 9-30 గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు, జిల్లా అధికారులు సిబ్బంది అందరితో సహా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర అవుతున్న దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్ రావు పాల్గొని ఉదయం 8-50 గంటలకు కలెక్టరేట్ కార్యాలయం నకు చేరుకొని, 8.55 అమరవీరుల స్తూపం నకు నివాళులు అర్పిస్తారని, ఉదయం 9 గంటలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో పాల్గొని జాతీయ పతాకావిష్కరణ గావించి, 9-02 పోలీసు గౌరవ వందనం స్వీకారం, ఉదయం 9-05 నుండి 9-25 వరకు జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సందేశాన్ని ఇస్తారని అన్నారు. సందేశం అనంతరం ఉదయం 9-30 గంటల అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఉండునని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ప్రజల ఆకాంక్షను అనుగుణంగా పాలన లేదు

సమాచార హక్కుచట్టం జిల్లా వేదిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



నిరంతరం ఉద్యమాలతో అనేక ఆంక్షలతో తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడిందని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రం ఏర్పడి 2023 జూన్ 2కు 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరం నిండుతున్నా ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన సాగడం లేదని పాలనలో ప్రజాస్వామిక స్వభావానికి బదులుగా రాచరిక ధోరణి కనపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో సహజ వనరులు ఉన్నాయి కానీ అవి స్థానిక ప్రజల చేతుల్లోకి వెళ్లడం లేదుని, ముఖ్యంగా భూములు పరాధీన మవుతున్నాయన్నారు. కొండలు గుట్టలు విధ్వంసం కొనసాగుతున్న ఇసుక మాఫియా రాజ్యమేలుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కూడా సరిగ్గా అమలుకు నోచు కోక,నిధులు పక్కదారి పడుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో కొత్త సంస్థలు పరిశ్రమలు వస్తున్నాయి కానీ స్థానికులకు ఉపాధి దొరకడం లేదన్నారు. స్థానిక సహకార సంఘాల వ్యవస్థ పట్లా ప్రభుత్వానికి ఒక విధానం లేదన్నారు. బడా పెట్టుబడులతో కార్పొరేట్లు వస్తుంటే రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలుకుతున్నాయని కానీ సష్టించి ఉపాధి అవకాశాలు ఎన్ని అనేది ప్రశ్నార్థకమేన్నారు. పారిశ్రామికరణ ఆహారశుద్ధి పరిశ్రమలు సాగునీటి ప్రాజెక్టుల , రీ డిజైనింగ్, రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో వేలాది ఎకరాలు కబళించ డానికి సిద్ధపడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం పన్నుల ఆదాయం పెరుగుతున్నది రాష్ట్రం అప్పుల్లో ఉన్నది రాష్ట్రం పెరుగుతున్నది. కానీ మానవ అభివద్ధి అడుగున పడిపోతున్నదన్నారు. అనారోగ్య పరంగా మరణాలు పెరిగి పోతున్నది అయినా మద్యం ఏరులై పారుతుందన్నారు. ప్రజలకు పోషక ఆహారం అందడం లేదని, ప్రతి సంవత్సరం పంట ఉత్పత్తులు పెరుగుతున్నది కానీ రైతు కుటుంబాల ఆదాయాలు పడిపోతున్నాయన్నారు. సాగు భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లు గా మారుతున్నదని, వ్యవసాయం చేయని వాళ్ళ చేతుల్లోకి భూములు వెళ్లిపోతున్నాయని, రాష్ట్రం కౌలు రైతుల సంఖ్య పెరిగి పోతున్నదని, చట్టబద్ధ పాలన సాగించిన ముఖ్యమంత్రి అత్యంత వివక్షతో కౌలు రైతులను గుర్తించడంలేదని, పేదలకు హక్కులు కల్పించే ఏ చట్టం రాష్ట్రంలో 9 ఏండ్లు పూర్తయిన అమలు కావడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అమలైన సరళీకరణ ప్రపంచీకరణ ప్రైవేటీకరణ విధానాలతో ప్రత్యేకంగా రాష్ట్రంలో బలంగా అమలవుతు ఈ వనరులు దోపిడీకి గురవుతున్నాయని ఆరోపించారు. ప్రజల ప్రజాస్వామిక హక్కులను దాడిచేసే అప్రజాస్వామికంగా పాలన కొనసాగుతుందని. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అధైర్య పడవద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

జెడ్పి చైర్మన్ పుట్ట మధు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పెద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధుకర్ అన్నారు.మండలంలోని వళ్ళెంకుంట గ్రామానికి చెందిన గౌస్ మూహిద్ పాషా బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పి చైర్మన్ గురువారం మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి,సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు సిద్ధి లింగమూర్తి, కొండంపేట సర్పంచ్ కుమారస్వామి, కొప్సస్ సభ్యుడు ఆయూబ్ ఖాన్, రాఘవ రెడ్డి,తాజుద్దీన్, పంథకాని చంద్రకళ,నాగేశ్వర్ రావు, కత్తెర సాల పాల్గొన్నారు.

సాగునీటి దినోత్సవం, చెరువుల పండుగకు సన్నాహాలు

నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ బి విజయభాస్కరరావు

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి రంగంలో సాధించిన విజయాల ప్రగతిని ప్రజలకు తెలియజేసేందుకు ఈనెల 7వ తేదీన సాగినీటి దినోత్సవం, 8వ తేదీన చెరువుల పండుగను నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ములుగు జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ బి విజయభాస్కరరావు తెలిపారు.గురువారం నీటిపారుదలశాఖ ములుగు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చీఫ్ ఇంజనీర్ బి విజయ భాస్కరరావు వివరాలు వెల్లడించినారు. 2014 తర్వాత నీటిపారుదల శాఖలో ఎన్నో సంస్కరణలు చోటుచేసుకుని అద్భుత విజయాలు సాధించామని తెలిపారు. ములుగు, భూపాలపల్లి, నర్సంపేట మూడు నియోజకవర్గాల పరిధిలో ఉత్సవాలను నిర్వహించేందుకు తమ శాఖ ద్వారా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏడవ తేదీన సాగునీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ములుగు జిల్లాలో వెంకటాపూర్ మండలం రామప్ప సరస్సు వద్ద సాయంత్రం ఐదు గంటల నుండి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో సాగునీటి దినోత్సవాన్ని భీమ్ గణపురం చెరువు వద్ద నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా నర్సంపేటలో వ్యవసాయ శాఖ మార్కెట్ హాలులో సాగునీటి దినోత్సవాన్ని నిర్వహించనున్నామన్నారు. 8వ తేదీన చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా ములుగు, భూపాలపల్లి జిల్లాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో చెరువుల వద్ద సాయంత్రం ఐదు గంటల నుండి చెరువుల పండగ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.చెరువుల పండుగలో భాగంగా గ్రామాలలోని రైతులను సమీకరించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి భోజన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయనపేర్కొన్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల ప్రజలతో పాటు నర్సంపేట నియోజకవర్గ అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఈ పేర్కొన్నారు.

పదేళ్ల అభివద్ధి ప్రస్థానంలో పాలకుర్తికి ప్రాధాన్యత

టూరిజం హబ్ గా పాలకుర్తి

వేల కోట్లతో అభివద్ధి పరుగులు

ప్రతి గ్రామానికి పల్లెకు ఆవాస ప్రాంతానికి బీటీ రోడ్లు

పల్లె ప్రగతిలో పాలకుర్తి నియోజకవర్గానికి ప్రాధాన్యత

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రాష్ట్ర పదేళ్ల అభివద్ధి ప్రస్థానంలో పాలకుర్తికి అధిక ప్రాధాన్యత ఇచ్చానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం నవ తెలంగాణతో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగులతో ఆరు మండలాలను తీర్చి దిద్దేందుకు పటిష్టమైన ప్రణాళికను రూపొందించానని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోనే అగ్రగామిగా నిలిపాలన్నదే లక్ష్యం అన్నారు. పాలకుర్తి ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని తెలిపారు. నియోజకవర్గంలోని పాలకుర్తి, వల్మిడి, బొమ్మెర గ్రామాలకు ప్రత్యేక చరిత్ర ఉందని, టూరిజం హబ్ గా తీర్చి దిద్ది పర్యాటకులతో సందడిగా మారే విధంగా అభివద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఉచిత కుట్టు శిక్షణతో నియోజకవర్గంలోని పదివేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వేల మంది విద్యార్థులకు ఉచితంగా కోచింగులను అందించామన్నారు. పదేళ్ల ప్రస్థానంలో పాలకుర్తి నియోజకవర్గం సీఎం కేసీఆర్ సహకారంతో అభివద్ధి చేశామని తెలిపారు. ఉపాధి హామీ నిధులతో ఆరు మండలాల్లోని 177 గ్రామాల్లో 20 కోట్ల 34 లక్షలతో వైకుంఠ ధామాలను ఏర్పాటు చేశామన్నారు. నాలుగు కోట్ల 78 లక్షలతో డంపింగ్ యార్డులను నాలుగు కోట్ల 11 లక్షలతో 19 బహత్ పల్లె ప్రకతి వనాలు నిర్మించామన్నారు. 15 కోట్ల 27 లక్షలతో 320 గ్రామాల్లో పల్లె ప్రకతి వనాలను నిర్మించామని రెండు కోట్ల 11 లక్షలతో 160 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను నిర్మించామన్నారు. 3087 మహిళా సంఘాల్లోని 28,388 మంది మహిళలకు 471.42 లక్షల అందజేశామని అన్నారు. 3507 సంఘాల్లోని 21 వేల 795 మంది మహిళలకు 214 కోట్ల 30 లక్షల నిధులను అందజేశామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని 88039 మంది రైతులకు ఎనిమిది వందల తొంబై కోట్ల ఎనిమిది లక్షల రైతుబంధును అందజేశామన్నారు. 917 మంది రైతులకు 21 కోట్ల 13 లక్షల రుణమాఫీ చేశామన్నారు. 1238 మంది రైతులకు 61 కోట్ల 90 లక్షల రైతు బీమ్ అందించామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గం లోని రహదారులు అభివద్ధికి నోచుకోలేదని స్వరాష్ట్రంలో రహదారుల అభివద్ధికి పెద్దపీట వేశామన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలకు పల్లెలకు ఆవాస ప్రాంతాలకు జిల్లా కేంద్రాలకు రోడ్ల అభివద్ధితో పాటు రోడ్ల విస్తరణకు నాబార్డ్, సి ఆర్ ఆర్, ఎం జి ఎస్ వై, ఎం ఆర్ ఆర్, ఉపాధిహామీ నిధుల నుండి సుమారు 1000 కోట్లు ఖర్చు చేశామన్నారు. పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దడంతో పాటు పాలకుర్తిలో హరిత హోటల్ ఏర్పాటుకు టూరిజం ప్యాకేజీలో 25 కోట్లను మంజూరు చేశామన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని ఆలయాలన్నింటిని సుందరీకరిస్తున్నామని తెలిపారు. అభివద్ధిలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యతనిస్తున్నామని అన్నారు. రిజర్వాయర్ల తోపాటు మిషన్ కాకతీయ పనులతో నియోజకవర్గంలో విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. మిషన్ భగీరథ నీరును ప్రతి ఇంటికి అందిస్తున్న ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్ కు దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన పేదల కోసం 4561 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించి చేయించామని నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతమిచ్చామని తెలిపారు. పదేళ్ల ప్రస్థానంలో పాలకుర్తిని అభివద్ధిలో పరుగులు పెట్టించానని అన్నారు. అభివద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేసి తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా కషి చేస్తానని,ప్రజల సహాయ సహకారాలు తీసుకుంటానని తెలిపారు.

పెరిక కుల సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

జిల్లా సమన్వయ కమిటీ నాయకులు రావినేని రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 4న జరిగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెరిక కుల సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా సమన్వయ కమిటీ నాయకులు రామినేని రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర పెరిక కుల సంఘం ఆదేశానుసారం ఈనెల 4న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1గంట వరకు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర చైతన్య మహిళా డిగ్రీ కాలేజీ భవనం లో జయశంకర్ భూపాల పల్లి జిల్లా పెరిక కుల ఆత్మీయ సమావేశం ఉంటుందన్నారు ఈ సందర్భంలోనే నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు కావున జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉన్న మన పెరిక కుల పెద్దలు గ్రామ శాఖ, పరపతి సంఘము ముఖ్యులు అందురు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రైతులు సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్ పూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో శ్రీ మందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి గురువారం ఏఐసీసీ కార్యదర్శి,మాజీ మంత్రి వర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండెలా చూడాలన్నారు ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కోట రాజబాబుగుడాల అరుణ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఎంపీడీఓ మల్లిఖార్జున్, తహసీల్దార్ అంజయ్య, అన్ని గ్రామాలకు సంబందించిన స్పెషల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వారికి ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి కోడలు ఇటీవల రహదారి ప్రమాదంలో గాయపడగా గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రామర్శించారు. ఈ సందర్భంగా సీతక్క ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, పస్రా కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ అయిన బద్దం లింగారెడ్డి, పంగ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన యువకుడు తాండ్ర శ్రీకాంత్ (27) ఆకస్మికంగా మరణించగా గురువారం వారి పార్థివ దేహానికి భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి నివాళులర్పించారు. 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దుసరి గణపతి, గుమ్మడివెల్లి సర్పంచ్ శ్రిపల్, కాటం కుమారస్వామి, మహిళ నాయకు రాలు కత్తి శ్రీవాణి, మార్కెట్ డైరెక్టర్ బుశిగంపల ఆంజనేయులు, కొత్తకొండ గంగాధర్, దామెరా ప్రభాకర్, ఓరుగంటి రాజు, కడారి శ్రీకాంత్ , నల్ల రమేష్, జెగ్గం అశోక్, గడ్డం యాదగిరి, గోపాలదాసు ఉపేందర్, నల్ల విజయ్, నల్ల విల్సన్ ఉన్నారు .

శుభకార్యాలకు హాజరైన జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

నారపల్లిలోని సీబీఎస్ కన్వెన్షన్ హాల్‌లో నవాబుపేట సర్పంచ్ బూడిద జయ రాజేశ్వర్‌గౌడ్ కుమారుడు రవి కుమార్‌లి-శ్రావణి, జనగామ జిల్లా కేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్‌లో నర్మేట మండల మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన జిల్లా నాయకులు పెద్ది రాజిరెడ్డి కుమార్తె నవ్యశ్రీ-అభినాష్ రెడ్డి, నెల్లుట్ల గ్రామ శివారు బ్రమరాంభ కన్వెన్షన్ హాల్ నందు వనపర్తి గ్రామ నివాసి ములుగు నాగరాజు కుమార్తె ప్రణీత-రంజిత్, మండలం కుందారం గ్రామంలో పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఆశిష్ బబ్లూ సోదరుడు సతీష్ చంద్ర-మేఘన వివాహం గురువారం జరిగింది. బీఆర్ఎస్‌రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆశీర్వదించారు. నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బోల్లంపల్లి నాగేందర్ , సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, గుమ్మడవెళ్ళి సర్పంచ్ శ్రీ శ్రీపాల్ రెడ్డి, వనపర్తి సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దు, వనపర్తి ఎంపీటీసీ గోలి రాజిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు జెగ్గం ఆనంద్, గోపాలదాసు ఉపేందర్, తీగల శ్రీనివాస్ గారు, బోల్లంపల్లి మహేందర్, బొయినీ యాకన్న , ఆగరాజు , వట్టిపల్లి సంపత్, కొత్తకొండ గంగాధర్, దామెర ప్రభాకర్, ఓరుగంటి రాజు, సుభేష్ తదితరులు హాజరయ్యారు

సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాలి

బిజెపి రాష్ట్ర పాలసీ అండ్ రీసెర్చ్ అధ్యక్షులు భూక్య రాజు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రాచీన కాలం నుండి వస్తున్న మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి రాష్ట్ర పాలసీ అండ్ రీసెర్చ్ అధ్యక్షులు బుఖ్య రాజు అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామదేవతలు భూదేవి శ్రీదేవి బొడ్రాయి ప్రతిష్టాపన వంటి కార్యక్రమాలను మన తాతలు తండ్రుల కాలం నుండి నేటి వరకు కొనసాగడం మన ప్రాచీన సంప్రదాయాలను మనం కాపాడుకోవడం అని అన్నారు. అనంతరం లక్ష్మీపురం (నేతగాని గూడెం) బొడ్రాయి ప్రతిష్టాపన నిమిత్తం 5016 తన వంతు విరాళంగా ఇచ్చారు. తర్వాత రామపట్నంలోని కొండపర్తి సదాశివాచారి దశదినకర్మకు హాజరై సగులం సాంబశివరావు కంతం చంద్రశేఖర్ సంపత్ రవి సమక్షంలో పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కష్ణాకర్, ములుగు అసెంబ్లీ కన్వీనర్ బలరాం, బీజేవైఎం అధ్యక్షులు కొత్త సురేందర్, మెరుగు సత్య నారాయణ, కొత్త సుధాకర్‌రెడ్డి, శ్యామల శ్రీనివాస్, గాంధార్ల వెంకన్న గజ్జి కుమారు ,తోటరాజు, గాంధర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. రాఘవపట్నంలోని కొండపర్తి సదా శివాచారి దశదినకర్మకు సగులం సాంబశివరావు, కంతం చంద్రశేఖర్, సమక్షంలో హాజరై ఆర్థిక సహాయం చేశారు. సంపత్ రవి తదితరులు పాల్గొన్నారు

బహుజనులు ఏకం కావాలి

బీఎస్‌పీ నియోజకవర్గ అధ్యక్షులు రవికుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



బహుజనుల రాజ్యాధికారం కోసం బహుజనులు ఏకం కావాలని బి.ఎస్.పి పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు జిలకర రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో నీలి జెండాను ఎగురవేయాలని అన్నారు. తెలంగాణ సాధన కోసం 1569 మంది ప్రాణ త్యాగం చేస్తే కనీసం అమరుల కుటుంబాలను పట్టించుకొని ప్రభుత్వం నేడు దశాబ్ది ఉత్సవాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని బహుజనలంతా ఏకమై వేడుకలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బెహెంజీ మాయావతి 36 మంది ఎంపీలతో కలిసి తెలంగాణ బిల్లుకు మద్దతు తెలపడంతోనే తెలంగాణ వచ్చిందని గుర్తుచేశారు. పాలకుర్తి నియోజక వర్గంలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఎంతమందికి దళితబంధు ఇచ్చారో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రుణ మాఫీ చేయకుండా దళితులకు మూడెకాలు భూమి ఇస్తానన్న హామీలు మరిచిన ప్రభుత్వం రైతులకు కనీసం పంటనష్టం కూడా చెల్లించనందుకు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలా అని అన్నారు. అందుకే రాబోయే రోజులలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి గడ్డపై నీలి జెండా ఎగురే వరకు పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బహుజనులంతా ఏకమవ్వాలని, దోపిడి దొరల పాలనకు చరమ గీతం పాడాలని, బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు పడమటింటి భాస్కర్, పాలకుర్తి మండల కో-కన్వినర్ చెరిపెల్లి కుమార్, బహుజన నాయకులు ఉప్పుగళ్ల సోమయ్య,అజ్మీరా చందులాల్, తదితరులు పాల్గొన్నారు..

ఎర్రటి ఎండలో పింఛన్ కష్టాలు

నవతెలంగాణ-వాజేడు



మండుటెండలో పండు ముసలి (వద్దులు) వద్ధాప్య పింఛన్‌దారుల కష్టాలు వర్ణనాతీతం. బ్యాంకు ఖాతా దారుల ఈకేవైసి అప్డేట్ కారణంగా ఖాతాదారులు, ముఖ్యంగా వద్దులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. భానుడి భగ భగలకు బయటకు రావాలంటే వణికి పోతున్న ప్రజల నడుమ పింఛన్ డబ్బులు తీసుకోకుంటే రోజు పూట గడవని పరిస్థితిల నడుమ 80ఏండ్ల వృద్దురాలు కర్ర సహాయంతో సైతం నడవలేని పరిస్థితిలో సుమారు 30 కిలోమీటర్లు ప్రయాణం చేసి వాజేడు బ్యాంకురావడం జరిగింది .వాజేడు మండలం ఎడ్జర్లపల్లి గ్రామానికి చెందిన చెన్నం సాయమ్మ వయస్సు 80సంవత్సరాల వృద్దురాలు ఇద్దరు కొడుకులు వున్నా పట్టించు కునేవారు లేరని, వద్ధాప్య పింఛన్‌తోనే కాలం వెల్లదీస్తున్నానని వేలి ముద్రలు పడకపోవడం తో గత నెల వరకు ఊర్లో వేలిముద్రలతో వచ్చిన పింఛన్ డబ్బులు,రేషన్ బియ్యం ఈ నెల రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తోంది.

సంసిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పర్యవేక్షణలో కవాతు సాధన చేస్తున్న పోలీస్ సిబ్బంది

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు సగర్వంగా జెండా ఎగురవేసి పోలీస్ వారిచే గౌరవ వందనం సమర్పిస్తారు. అందుకోసం గురువారం ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది సాధన చేశారు. పేరెడ్ కమాండర్‌గా ఆర్ఐ కిరణ్, ఎమ్టీఓ వ్యవహరించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో ఘనమైన ప్రదర్శన ఇచ్చేలా పోలీస్ సిబ్బంది సాధన చేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ ఆపరేషన్ కిరణ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు వేదికలు పరిశీలించిన డీసీవో



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 3న తెలంగాణ రైతాంగ దినోత్సవం సందర్భంగా రైతు వేదికలను మామిడి తోరణాలతో, విద్యుత్ దీపాలతో, రంగవల్లులతో అలంకరించి పండగ వాతావరణంలో రైతులకు సమావేశం నిర్వహించాలని డీసీఓ సంజీవరెడ్డి సూచించారు. గురువారం మండల ప్రత్యేక అధికారి, డిసిఒ సంజీవరెడ్డి మండలంలోని ఆరు రైతువేదికలను సందర్శించి ఏవో ,ఏఈఓ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఒ వెంట ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏవో ప్రశాంత్ కుమార్,ఏపీఓ సుశీల్ కుమార్, ఏ ఈ ఓ లు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తోళ్ళవాగు పనులను ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-ఆత్మకూర్

గీసుగొండ మండలంలోని చంద్రయ్యపల్లె నుండి మనుగొండకు వెళ్లే దారిలో ఉన్నటువంటి తోళ్ల వాగు బ్రిడ్జి పనులను గురువారం చంద్రయ్యపల్లె సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్ర ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామ ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే ఎంతో ఇబ్బంది పడేవారిని ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టి కలెక్టర్ల దష్టికి తీసుకు పోవడం జరిగిందని..బ్రిడ్జి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. గ్రామ అభివద్ధికి శక్తివంచన లేకుండా కష్టపడతామని సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్ర ప్రసాద్ తెలిపారు.ఉప సర్పంచ్ వేణు, మల్లేష్,దమోదర్,నాగారం రవిందర్,యకయ్య,శ్రీను,ప్రతాప్, నాగరాజు, దయాకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గొడిశాల మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా చెందు, కోశాధికారి ఒంటరి క్రాంతి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పజెప్పడంతో బాధ్యత మరింతగా పెరిగిందని, యూనియన్‌లో ఎవరికి సమస్య వచ్చినా వారికి నా వంతు కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, సిద్ధ జనార్ధన్, వల్ల సదానందం, జయంత్,దిలీప్,తుటి శ్రీను, ఇస్లావత్ స్వామి, రొడ్డ రవి,రెడ్యా,కష్ణ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన చౌళ్ల కిషన్ రావు ఇటీవల అకాల మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్రరైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కండెరావు, పేర్వాల లింగమూర్తి, లోకాటి నగేష్, హింగే భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ ఆవరణ వరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో సంపూర్ణ సురక్ష హెచ్ఐవీ ఎయిడ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన ర్యాలీని స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారం, ఎంపీటీసీ జన్ను జయరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవీ ఎయిడ్స్ గురించిన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సాధనపెల్లి ధర్మేందర్, చైల్డ్ ఫండ్ ఇండియా ఎల్ డబ్ల్యూ ఎస్ సూపర్వైజర్ కుమారస్వామి, హెచ్ఎం ఉషారాణి, కరస్పాండెంట్ మరియాదాసు, హెల్త్ సూపర్వైజర్ హెప్సీబా, ఏఎన్ఎం మాధవి, రెజీనా, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, సిఎఫ్ఐ లింక్ వర్కర్ వీరన్న, వాలంటీర్స్ ఉడుత భాస్కర్, బుట్టి ఈశ్వర్, రాజు, స్వామి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వెంకన్న, సాగర్, కుమారస్వామి, నరసయ్య, శ్రావణ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు చెక్కును బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన మంతుర్తి నీల ప్రమాదంలో మృతిచెందింది. నీల కుటుంబ సభ్యులు మంతుర్తి అశోక్‌కు గురువారం రాజీవ్‌గాంధీ ప్రమాద భీమా పథకం కింద రూ.2లక్షల చెక్కును వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో అందజేసినట్లు అశోక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఐనవోలు

పెరుమాండ్ల గూడెం గ్రామానికి చెందిన కావటి మధు అనే యువకుడు ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తూ మామునూరు శివారు రామకష్ణ పురం ప్రధాన రహదారిపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చి ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడగా వెంటనే స్థానికులు ఆటోలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్ పరిసర ప్రాంతంలో ఓవ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను ఏనుమాముల పోలీసులు కనుగొని సిఐ మహేందర్ బాధితునికి అప్పగించారు. మణికంఠ కాలనీకి చెందిన పోతరాజు హరీష్ అనే వ్యక్తి గురువారం తన ఫోన్ వివో టి.5జీ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలో పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎనుమాముల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సీఐ మహేందర్ సిఇఐఆర్ యాప్ ద్వారా ఫోన్ కనుగొని బాధితునివి అప్పగించారు. ఈ సందర్భంగా ఫోన్ కనుగొనడంలో కషి చేసిన ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ దేవాలను సిఐ అభినందించారు.

ఈనెల 22 నుంచి సదరం క్యాంపులు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలోని దివ్యాంగులకు ఈనెల 22 నుంచి అన్ని కేటగిరీలకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన షెడ్యూలు ఎంజీఎం, ఆర్ఈహెచ్ అధికారులు విడుదల చేసినట్లు తెలిపారు. మీ సేవ కేంద్రాల్లో దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకొనుటకు ఈనెల12వ తేదీన ఉదయం 11 గంటల నుంచి ఆర్థోపెడిక్, అంధత్వం, మానసిక, వినికిడిలోపం గలవారికి స్లాట్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో జూన్ 2 నుండి 22 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో జయప్రదం చేయా లని జెడ్పీటీసీ బానోతు సింగులాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ పంతులు నాయక్, ఏఎంసీ డైరెక్ట ర్ పట్టాపురం ఏకాంతం, సొసైటీ చైర్మన్‌లు మనోజ్‌కుమార్, దేవేందర్, ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్, తహశీల్దార్ కోమి అజ్మీరా, ఎస్సై దేవేందర్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు సంబరాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 2 నుండి 22 వరకు కొనసాగనున్న రైతు సంబరాలను విజయవంతం చేయాలని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ కోరారు. మండలంలోని కొంకపాక రైతు వేదిక క్లస్టర్ గ్రామాలైన అనంతారం, గోపనపల్లి, కొంకపాక, శ్రీనగర్, మూడేత్తుల తండా సర్పంచులు ఎంపీటీసీలతో కలిసి సన్నాహక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో రైతు సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సుబ్బారావు, మహేష్, దేవేందర్, లక్ పతి, వర్కాల రమేష్, ఎంపీటీసీ మోహన్ రావు, ఉప సర్పంచ్ విజయ్, బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ్,పంచాయతీ కార్యదర్శి సదానందం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మాకు సాటి లేరు..పోటి కాదు..



ప్రణాళికతో పనిచేయడం వల్లనే విజయాలు..

పండుగలా దశాబ్ది ఉత్సవాలు..పాలుపంచుకోండి

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

అభివృద్ధి పనులు చేపట్టడంలో మాకు సాటి లేరని..ఎవరు పోటి కాదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా విరాజిల్లిందన్నారు. ఆనతి కాలంలోనే సంక్షేమాభివృద్ధి రంగాల్లో అనేక విజయాలను సాధించి దేశంలోనే తెలంగాణ ముందు వరసలో నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నాలుగున్నర యేండ్లలో ఎన్నోఅడ్డంకులను ఎదుర్కొనైనా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లామన్నారు. కేసీఆర్ అందించిన స్ఫూర్తితో పారదర్శకంగా అవినీతి లేకుండా ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించామన్నారు. సాగు నీటి, విద్యా, వైద్య రంగాల్లో అద్భుతమైన ఫలితాలను సాధించగలిగామన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తక్కువ సమయంలో మునుపెన్నడు, ఎవరు చేయలేని అభివృద్ధిపనులు చేపట్టామని తెలిపారు. తాను రూపొందించిన ఇరిగేషన్ సర్క్యూట్‌లో ప్రతి గీత వెంట గోదారమ్మ నడుచుకొంటూ వచ్చిందని చెప్పారు.

దేవాదుల ఎత్తిపోతలు ద్వారా పాకాల, రంగయ్య చెరువులు, ఎస్సారెస్పీ కాల్వ ద్వారా మరో 274 చెరువులను నింపి రెండు పంటలకు సరిపడా నీటిని తీసుకొచ్చి రైతుల కాళ్లు కడిగామన్నారు. దాని ఫలితంగానే ఖరీఫ్ ఇటీవల యాసంగిలో గణనీయంగా దిగుబడులు రైతుల చేతికొచ్చాయని గుర్తు చేశారు. ఇందుకోసం ముందు చూపుతో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి గోదాములను కూడా నిర్మాణం చేసి రైతులకు అందుబాట్లోకి తీసుకొచ్చామన్నారు.

ఈ ప్రాంత పేద విద్యార్థులకు ఎనిమిది గురుకుల పాఠశాలను తీసుకొచ్చి నాణ్యమైన విద్యా, వసతి సౌకర్యాలను మెరుగు పర్చమన్నారు. రూ.70 కోట్లతో జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నామని అది మరో 90 రోజుల్లో పూర్తికానుందని, టీ హబ్ ద్వారా 56 రకాల వైద్య పరీక్షలు చేసి నాణ్యమైన వైద్య సదుపాయం అందుబాటులోకి రానుందన్నారు. 49 పల్లె దావాఖానాలు పూర్తి దశకు చేరుకున్నాయని పల్లెల్లోనే వైద్యారోగ్య సేవలను ప్రభుత్వం అందించబోతుందన్నారు. ఇక ప్రతి ఊరికి బీటీ రోడ్డు వేశామని 73 జీపీలకు కార్యాలయ భవనాలను నిర్మిస్తున్నామన్నారు.

ప్రణాళిబద్ధంగా ముందుకెళ్లడం ద్వారానే తక్కువ సమయంలో అనేక విజయాలను సాధించగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైపు సంక్షేమ రంగంలో 56 వేల మందికి రైతు బంధు పథకం, 7వేల మందికి రైతు బీమా ప్రభుత్వం అందించామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.64 కోట్ల విలువజేసే ఎల్‌వోసీ, చెక్కులను అందించి మెరుగైన వైద్యం అందించామని తెలిపారు. ఇప్పటి వరకు 11వేల 500 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పెండ్లీ కానుకగా ఇచ్చామన్నారు. 58వేల 500 మందికి ఆసరా పింఛన్‌ల పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కిందటేడాది వడగండ్ల వానలకు దెబ్బతిన్న రైతులకు రూ.11 కోట్ల ఇన్‌పుడ్ సబ్సిడీ అందించామని, ఇటీవల కురిసిన వడగండ్లతో తీవ్రంగా నష్టపోయిన రైతులను సీఎం కేసీఆర్ సందర్శించి ఓదార్చాడన్నారు. నియోజకవర్గంలో 42,500 ఎకరాల మేరకు నష్టవాటిల్లగా ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించారని తెలిపారు. ఒక్క నర్సంపేటకే రూ.42 కోట్ల 50లక్షలు విడుదలైయ్యాయని త్వరలో రైతులకు పంపిణీ చేస్తామన్నారు.

ఈ లబ్దిదారులందరు దశాబ్ది ఉత్సవాలలో పాలుపంచుకబోతున్నారన్నారు. ఇందుకోసం ప్రజలకు అర్థమైయ్యేలా సాధించిన విజయాలు, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతిఊరిలో ఫ్లెక్సీలు, పోస్టర్‌ల ద్వారా ప్రచారం చేస్తూ ఈ ఉత్సవాలలో పాల్గొనేలా 21 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఊరూరా పండుగాల నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలలో ప్రజలందరు భాగసామ్యులై ఆశీర్వదించాలని కోరారు.

ఈ సమావేశంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, దార్ల రమాదేవి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

నర్సంపేట మున్సిపాలిటీలో ముసలం..



చైర్‌పర్సన్ భర్తపై తీవ్ర అసహనం..

కౌన్సిల్ సమావేశానికి గైహాజరు..

క్యాంప్‌కు 11 మంది కౌన్సిలర్‌లు

అవిశ్వాసామే అంతిమ లక్ష్యంగా పావులు

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట మున్సిపాలిటీ పాలకవర్గంలో ముసలం మొదలైంది..చైర్‌పర్సన్ గుంటి రజనీ భర్తపై కిషన్‌పై బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్‌లు దండ యాత్ర ఎత్తారు..ఏకంగా పలువురు కౌన్సిలర్‌లు క్యాంప్‌నకు తరలివెళ్లడంపై పట్టణంలో సర్వత్రా చర్చనీయంశంగా మారింది.. నాలుగేండ్ల పదవీ కాలంలో చైర్‌పర్సన్ భర్త గుంటి కిషన్ తమ వార్డుల అభివృద్ధి పట్ల అడ్డంకిగా మారాడని ధ్వజమెత్తుతున్నారు..అధికార పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్‌లు గురువారం నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి డుంబా కొట్టడం ఈ అసంతృప్తిని బాహాటం చేస్తుంది.. ఇదే అదనుగా చైర్‌పర్సన్ పదవీకై ఓ కౌన్సిలర్ చైర్‌పర్సన్ గుంటి రజనీపై అవిశ్వాసానికై పావులు కదుపుతున్నట్లు తెల్సింది..మున్సిపల్ పాలకవర్గంలో 24 మంది వార్డు కౌన్సిలర్‌లు ఉండగా బీఆర్ఎస్‌కు 16 మంది, కాంగ్రెస్‌కు 6గురు మరో ఇద్దరు ఇండిపెండెంట్ కౌన్సిలర్‌లు ఉన్నారు. ఎన్నికైన తదుపరి ఇండిపెండెంట్‌లు అప్పటి టీఆర్ఎస్‌లో చేరారు. చైర్‌పర్సన్‌పై అవిశ్వాస నోటీసు అందజేయాలంటే కౌన్సిల్‌లో కనీసం సగం మంది తక్కువ కాకుండా కౌన్సిలర్‌లు సంతకాలు పెట్టి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలి. తదుపరి అధికారులు అవిశ్వాస సమావేశానికి కౌన్సిలర్‌లకు నోటీసులు జారీ చేస్తారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గాలంటే మూడింట రెండొంతుల మంది కౌన్సిలర్‌లు ఆమోదం తెల్పుతూ ఓటేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం క్యాంప్‌కు ఇప్పటి వరకు 9 మంది కౌన్సిలర్‌లు వెళ్లినట్లు తెల్సింది. మరో ఇద్దరు కూడా అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. వీరిద్దరితో కలిపి ప్రస్తుతం 11 మంది అసంతృప్తి జాబితాలో ఉన్నట్లు తెల్సుతుంది. అవిశ్వాస నోటీసులో బీఆర్ఎస్ నుంచి మరొకరు సంతకం చేయాల్సి ఉంటుంది. లేనట్లయితే కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్‌లను అనివార్యంగా బీఆర్ఎస్ అసంతృప్తివాదులు జతచేసుకోవాల్సి ఉంటుంది. పదవీ కోసం కాంగ్రెస్ మద్దతు కోరుతే ఆ అసమ్మతి కౌన్సిలర్ భవితవ్యం ప్రశ్నార్థకమేనే చెప్పాలి. అధికార పార్టీలో చైర్‌పర్సన్‌పై అసంతృప్తి ఏ స్థాయికి చేరుకుంటుందో కాంగ్రెస్ కౌన్సిలర్‌లు ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితిల్లో అధికార పార్టీలో చీలుకలు తేవడానికి మాత్రం కాంగ్రెస్ ఏ మాత్రం అవకాశం వచ్చినా వొదులు కోదనే చెప్పాలి. బీఆర్ఎస్ కౌన్సిలర్‌లో అత్యధికులు మాత్రం అవిశ్వసమే అంతిమ లక్ష్యంగా భావిస్తున్నట్లు తెల్సుతుంది. కాగా ఈ తదంగంపై ఎమ్మెల్యే రంగంలోకి దిగి అసంతృప్తి కౌన్సిలర్‌లతో చర్చలు జరిపి ఈ ముసలానికి ముగింపు పలికే అవకాశాలు కూడా లేకపోలేదని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకోవడం కన్పించింది.

పంచాయతీ కార్యదర్శిపై సర్పంచ్ ఫిర్యాదు

నవతెలంగాణ-పర్వతగిరి

సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు తెలియకుండా గ్రామ పంచాయతీ నిధులను అక్రమంగా డ్రా చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి డి.కృష్ణంరాజుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండలంలోని ఇస్లావత్ తండా సర్పంచ్ ఇస్లావత్ రమేష్ పర్వతగిరి ఎంపీవో పాక శ్రీనివాస్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే తమ గ్రామ పంచాయతీకి సంబంధించి జమ కావాల్సిన నిధులు ఖాతాలో పడ్డాయా ? అనిబ్యాంకులో స్టేట్‌మెంట్ కోరగా బ్యాంకు సిబ్బంది గ్రామ పంచాయతీ డబ్బులు పడ్డాయని పీఎఫ్ఎంఎస్ ఖాతా నుండి నిధులు విడుదల చేసినట్లు చెప్పారన్నారు. వెంటనే సర్పంచ్ తనకు తెలియకుండా నిధులు ఎవరు విడుదల చేస్తారని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీవో పాక శ్రీనివాస్‌ను అడగడంతో ఆయన సిస్టం ఆపరేటర్ వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి రూ.1 లక్ష నిధులు బదిలీ చేయిచుకున్నారని చెప్పారు. గతంలో తన అనుమతి లేకుండా చెక్కులు, డిజిటల్‌కే కొట్టవద్దని సిస్టం ఆపరేటర్ ను హెచ్చరించడం జరిగిందని అయినప్పటికీ వినకుండా ఈ పంచాయతీ ఆపరేటర్ బతుక రాజేష్, పంచాయతీ కార్యదర్శి ఇద్దరు కలిసి ఒక్కటై పంచాయతీ కార్యదర్శి తన ఖాతాకు డబ్బులు మార్చుకుని తీసుకున్నారన్నారు. పీఎఫ్ఎంఎస్ ఖాతా నుండి 2023 మే 18న రూ.45వేలు, 19న రూ.55వేలు నిధులు విడుదల చేశారన్నారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు కనీస సమాచారం లేకుండా, నోట్ ఫైల్ రాయకుండా, తీర్మాణం, ఎంబీ రికార్డు చేయకుండా చెక్కులపై వారి సిగ్నేచర్ ఉన్న స్టాంప్‌ను వేసుకుని తన పేరుమీద రూ.38వేల చెక్కు మార్చుకుని డ్రా చేసుకున్నారన్నారు. పాలకవర్గానికి వ్యతిరేకంగా తననైజం చూపిస్తా అని ఏ రాజకీయం ఏమి చేయదని సంబంధిత పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్నారని సర్పంచ్ ఆరోపించారు. గతంలో నెక్కొండ మండలంలో పనిచేసిన సమయంలో కూడా ఈ విధంగా వ్యవహరించి జెడ్పీటీసీతో గొడవచేశారని ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడిన జీపీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రమేష్ కోరారు.

మున్సిపల్ కార్మికుడు మృతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వీధిదీపాల విభాగంలో పని చేసేటువంటి శేఖర్ అనే కా ర్మికుడు ఈరోజు ఉదయం వీధి దీపాల రిపేర్ కోసం స్తంభం ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నిచ్చెన పై నుండి కిందపడి మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు కోరారు.

కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ ఆర్థిక సహాయం

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వీధి దీపాల (ఎలక్ట్రిషన్) ఔట్సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు నిచ్చిన పైనుండి పడి అక్కడికి అక్కడే కార్మికుడు మరణించగా ఘటన స్థలానికి చేరుకొని కార్పొరేషన్ నగర మేయర్ కమిషనర్ సంబంధించిన వింగ్ అధికారి ఎలక్ట్రిషన్ డి ఈ సంజయ్ కుమార్ పరామర్శించగా అక్కడే చేరుకున్న 56 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సునీల్ కుమార్ బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా మున్సిపల్ అధ్యక్షులు నద్దులూరి రాజేష్ ఖన్నా ఇద్దరు కలిసి అధికారులకు వివరించగా అధికారులు స్పందించి ఆర్థిక సాయంతో సహా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ శెట్టి రవితేజ శంకర్ సురేందర్ బషీర్ నాగార్జున తదితర కార్మికులు పాల్గొన్నారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వేలేరు

సమయాన్ని సద్వినియోగం చేసుకునే వాళ్లే అత్యంత తెలివికలవారు,అన్ని దానాల్లోకెల్లా విద్యాధానం గొప్పది అని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ వేలేరులో అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పిహెచెస్ వేలేరు పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ , విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువబోతున్న విద్యార్థులకు నెలరోజుల ఉచిత వేసవి శిక్షణా తరగతుల ముంగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అకడమిక్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఉచిత శిక్షణా తరగతుల ఉపాధ్యాయులు బొల్లం రాజు, మొగిలిచెర్ల శ్రీనివాస్, రుద్రోజు రాజుల సేవలను కొనియాడుతూ అన్ని దానాల్లోకెల్లా విద్యాధానం గొప్పది అని 2011 నుండి ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న ఉపాద్యాయుల సేవలను కొనియాడారు. శిక్షకులు మాట్లాడుతూ ఉచిత తరగతుల నిర్వాహణకు, సదుపాయాల కల్పనకు సర్పంచ్, ఉపసర్పంచ్ సహకారాన్ని కొనియాడారు. స్టేషనరీ నిమ్మిత్తం ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ ఒక వెయ్యి రూపాయలు అందించారని. ఉచిత కోచింగ్ అనంతరం నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థుల ప్రోత్సాహక బహుమతుల కోసం రూ 1500 అందించిన వేలేరు గ్రామ ప్రభుత్వ ఉపాద్యాయులు బిల్లా మహేందర్ కు ప్రత్యేక కత్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కరిస్టులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో కొల్లూరి మల్లయ్య గురువారం అనారోగ్యం తో మతి చెందగా స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు నీరటి బుచ్చమ్మ, తిరుపతి, పి ఎ సి యస్ డైరెక్టర్ చీదురు కిష్టయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, నాయకులు కొల్లూరి దేవేందర్, కొల్లూరి నాగరాజు, కొల్లూరి మల్లయ్య, కొల్లూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన మహోత్సవం

కేసముద్రం రూరల్ : మండలంలోని కోమటిపల్లి గ్రామంలో నూతన బొడ్రాయి పున ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా మాజీ కేంద్రమంత్రి వర్యు లు పోరిక బలరాంనాయక్.బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ , గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశంల ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి ఇంటికి తేనేటి విందుకు హాజరయ్యారు. టీపీసీసీ ఆదివాసీ అధ్యక్షులు తేజావత్ బెల్లయ్యనాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునవత్ రాధ, మేకల వీరన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాదవ్‌రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ సాధనకై కదం తొక్కిన రెడ్లు



నవతెలంగాణ-కాజీపేట

రెడ్డి కార్పొరేషన్ సాధనకై రెడ్లు కదంతొక్కారని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి అన్నారు. మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో రెడ్ల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నిరుపేద రెడ్లు వారి హక్కుల కొరకు రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ వస్తున్నారని, ప్రధానంగా అగ్రవర్ణ కథనభేరి, వరంగల్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్లో కాకతీయ రెడ్ల శంఖారావం, హైదరాబాదులో జరిగిన రెడ్ల సమరభేరి పాదయాత్రలు నిరసన దీక్షలు అసెంబ్లీ కార్యక్రమాలు విజయవంతమైనందున 2018 టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఇస్తామని సీఎం ప్రకటించారన్నారు. నాలుగున్నర సంవత్సరాలైనా రెడ్డి కార్పొరేషన్ పై ఎలాంటి ప్రకటన రాకపోవడం, రాష్ట్రంలో ఉన్న రెడ్డి సంఘాలను కలుపుకొని రెడ్ల ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా వివిధ జిల్లాల్లో ఉద్యమాలు చేస్తున్నామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి మాట్లాడుతూ రెడ్డి అంటే కులం కాదని గుణం అని తక్షణమే చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ నేత ప్రధాని అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ ప్రకటించి ఎంతోమంది అగ్రవర్ణాలకు మేలు చేశారని గుర్తు చేశారు.

నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్లలో ఐక్యత ఉందని చాటి చెప్పడానికి ఆత్మీయ సమ్మేళనమే నిదర్శనమని తప్పకుండా రాష్ట్ర క్యాబినెట్లో రెడ్డి కార్పొరేషన్ సాధనకై ఒప్పించి ఒత్తిడి తేనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర నాయకులు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, పైళ్ళ హరినాథరెడ్డి, నల్ల సంజీవరెడ్డి, డీకే వసంతరెడ్డి,మాజీ కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, చందుపట్ల నరసింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి, కూచన రవళిరెడ్డి, రెంటాల కేశవరెడ్డి, రామిడి రామిరెడ్డి, నూకల నరేష్‌రెడ్డి, రావుల నరసింహారెడ్డి, కట్టంగూరి రాంగోపాల్ రెడ్డి, రాధారపు సంజీవరెడ్డి, కేతిరి దామోదర్ రెడ్డి, నల్ల రాజిరెడ్డి, కామెడీ సతీష్ రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి, మాడుగుల పాపిరెడ్డి, ముదిగంటి వెంకటరెడ్డి, వీసం రమణారెడ్డి, చాడ వెంకటరెడ్డి, చాడ జైహింద్ రెడ్డి, కొమురెల్లి భూమిరెడ్డి కోరల్ల విద్యాసాగర్ రెడ్డి, సంధ్యారెడ్డి, గంకిడి ప్రభాకర్ రెడ్డి, నందికొండ రాజిరెడ్డి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమ నేత శివాజీ సంస్మరణ సభ

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ గిర్మాజిపేట వాసి నూతి చత్రపతి శివాజీ సత్యం కన్వెన్షనల్ హంటర్ రోడ్డు హనుమకొండ నందు సంస్మరణ సభ నిర్వహించి పాలువురు వ్యక్తలు కొనియాడారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతుడు ఛత్రపతి శివాజీ బ్రతికి ఉండగా అనేక ప్రజా పోరాటాలు చేసి పేద ప్రజలకు దళిత గిరిజన ప్రజలకు న్యాయమైన పనులు చేసి పెట్టాడన్నారు. వరంగల్ జిల్లాజన సమితి అధ్యక్షులుగా కోండరాం నేతత్వంలో అనేక పోరాటాలు చేశారు. పేద ప్రజల వెంట ఉండి, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాడు అని తెలంగాణ రాష్ట్ర నేత జన సమితి అధ్యక్షులు కొండదరాం అన్నారు. ఈ కార్యక్రమంలో అవయవదాన అసోసియేషన్ సభ్యులు పాల్గొని నేత్ర శరీర దానం పై అవగాహన కల్పించారు మతుడు శివాజీ కి నివాళులర్పించి అభినందనపత్రం ఇచ్చారు,ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శంకర్రావు యాదవ్ సలాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బొమ్మాల శంకర్‌కు దళితరత్న అవార్డు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని ఎల్గుర్ రంగంపేటకు చెందిన బొమ్మలశంకర్ గురువారం దళితరత్న అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్యాలయంలో జాతీయ మాల మాహనాడు నాయకులకు దళితరత్న అవార్డును తెలంగాణ రాష్ట్ర పుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడరాజీవ్ సాగర్ చేతుల మీదుగా అందజేశారు. యువ సంకల్ప అనే స్వచ్ఛంద సంస్థ ను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి సమాజ సేవలో ముందుకు నడుస్తున్న శంకర్ కు అవార్డు ప్రధానం చేశారు. మెమెంటోతో పాటు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరి రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర నాయకులు తుప్పరి నరసింహస్వామి, సరికిటి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-రాయపర్తి

దాదాపు 17 ఏళ్ల కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తరువాత వివిధరంగాల్లో స్థిరపడ్డారు. గురువారం తిరిగి అదే పాఠశాలలో కలుసుకొని నాటిమధుర జ్ఞాపకాలను నెమరేసుకొని పంచుకున్నారు. దీంతో రాయపర్తి జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణంలో సందడి నెలకొంది. పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కుంటూ కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను పంచుకొనికొత్త నూతన జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సమ్మయ్య, రమేష్, కృష్ణమూర్తి, భాస్కర్ రావు, హరిగోపాల్, సత్యనారాయణ, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, ఐత రాజు, కష్ణా, రాజేష్, రమ, రవీందర్, బాబు, మమత, అనిత, మహేశ్వరి, స్వర్ణలత, స్వాతి, రజిత, సునీత, ఆర్పియా పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ ప్రజాపంథ దివాస్ విజయవంతం చేయండి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రాష్ట్ర మహాసభలు జూన్ 2 నుండి 12 వరకు దీక్ష దివాసును జయప్రదం చేయాలని గురువారం కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐఎంఎల్ ప్రజా పంథా మహబూబాబాద్ గూడూర్, కేసముద్రం, ఇనుగుర్తి సంయుక్త మండలాల కార్యదర్శి కామ్రేడ్ కన్మంత రెడ్డి, భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ జూన్ 2, 2023 వరకు రాష్ట్రం ఏర్పడి పదేళ్ళ పూర్తి చేసుకుని 11వ సంవత్సరానికి అడుగు పెడుతున్న సందర్భంగా సీపీఐఎంఎల్ ప్రజాపంథ శ్రేణులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిరసన కార్యక్రమాలు, రాస్తారోకోలు, ప్రభుత్వ ప్రజా, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ జంపాల మల్లేశం , వాంకుడోత్ వీరన్న, బాలాజీ, వీరు, పద్మ ,సత్యమ్మ, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రాష్ట్రంలో ఏమి సాధించారని దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-గార్ల

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో ప్రజలకు ప్రభుత్వం ఏం చేసిందని దశాబ్ద ఉత్సవాల పేరిట వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని విమర్శించారు. కుటుంబ పాలన తప్ప ప్రజలకు అందించిన ప్రయోజనాలు ఏమున్నదని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా కేసీఆర్ అవినీతి పాలనపై ప్రజల దష్టి పడకుండా ఉండేందుకే ప్రజల దష్టి మళ్లించేందుకే ఉత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రకటించి రెండు నెలలు దాటినప్పటికి నేటి వరకు రైతులకు నష్టపరిహారం అందించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, రైతులకు ఎరువులు ఉచితంగా ఇస్తామన్న హామీ, ఇంటి కోక ఉద్యోగం ఇస్తామని వాగ్దానం చేసిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సంవత్సరాల కాలంగా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకుండా, గ్రామ పంచాయతీలకు 5 వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉండగా వెయ్యి కోట్లు ఇస్తే గ్రామాలలో సుపరిపాలనా ఎలా సాధ్యమవుతుందన్నారు. ఇకనైనా ప్రజాధనంతో ప్రజలకు ఉపయోగపడే పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మహార్దశ దిశగా వరంగల్ నగరం



త్వరలో కలెక్టర్ కార్యాలయం శంకు స్థాపనలు
ఓ సిటీ కేంద్రంగా భవన సముదాయాలు
అందుబాటులోకి ప్రభుత్వ సేవలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌నగరం రాణి రుద్రమదేవి పరిపాలించిన గడ్డగా గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్నప్పటికీ అదే విధంగా వ్యాపారాల కేంద్రంగా గొప్ప పేరు ప్రఖ్యాతలు ఉన్నది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 సంవత్సరంలో స్మార్ట్ సిటీ పథకం కింద వరంగల్ నగరం మెయిన్ రోడ్లు అభివద్ధి చేయుటకు అడుగులు పడి నేటికీ రోడ్ల విస్తరణ అభివద్ధి పనులు పూర్తిస్థాయికి రావడంతో రవాణా వ్యవస్థ సౌకర్యంగా ఉంది. వరంగల్ జిల్లా ఏర్పడిన తర్వాత కూడా ప్రభుత్వ కార్యాలయాలు హనుమకొండ లోనే ఉండటం వరంగల్ జిల్లా వాసులు తమ పనుల నిమిత్తం హనుమకొండకు వెళ్లేవారు. కానీ వరంగల్ జిల్లా ఏర్పడిన తర్వాత క్రమక్రమంగా వరంగల్ నగరం అభివద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

వరంగల్ నగరంలో ఓ సిటీ ప్రభుత్వ కార్యాలయాల కేంద్రంగా త్వరలో ఏర్పాటు కాబోతోంది. అజామ్ జాయి మిల్ గ్రౌండ్లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమీకత భవనాల నిర్మించడానికి త్వరలో శంకుస్థాపన చేయడానికి సిద్ధం మవుతున్నాయని సమాచారం 5అంతస్తులతో అన్ని హంగులతో వరంగల్ బస్‌స్టాండ్ నిర్మించ డానికి శంకుస్థాపన చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూరగా యల మార్కెట్ యార్డును ప్రారంభించు కోవడంతోపాటు. అదేవిధంగా సమిక్రుత మార్కెట్ యార్డు పనులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా రూ.1100 కోట్ల లతో 24 అంతస్తుల్లో ఆధునిక సాంకేతికత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మాణ పనులు ఇప్పటికీ 10 అంతస్తు లు పూర్తి కావస్తున్నాయనీ, దసరావరకు వైద్య సేవలు అందించాలని శరవేగంగా పనులు కొనసాగుతున్నాయనీ , మామునూర్ ఎయిర్పోర్ట్ కు కావలసిన అదనపు భూములు సర్వే ప్రక్రియ వేగవం తంగా పూర్తి చేయడానికి అధికారులు నిమగ్నమయ్యారనీ సమాచారం.

జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు సిద్ధం

రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసి అనంతరం అతి త్వరగా జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పనులు పూర్తిస్థాయిలోకి వచ్చి త్వరలో జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇచ్చే పనుల్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారు. దుపకుంటలో పేదవారికి డబుల్ బెడ్ రూమ్ లు అందజేసేందుకు పనులు పూర్తి దశకు చేరుకున్నవని తెలిసింది. గతంలో చూసినట్లు అయితే వరంగల్ కు వ్యాపార కేంద్రంగా,అదేవిదంగా చారిత్రక నగరంగా గొప్ప పేరు ఉన్నప్పటికీ అభివద్ధిలో మాత్రం హన్మకొండ కంటే వెనుకబాటు ఉండేది , కానీ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వరంగల్ ను ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం అభినందనీయం అని పలువురు అనుకుంటున్నారు.75కోట్లతో బస్‌స్టాండ్, వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీకత భవనాలు నిర్మించడానికి శంకుస్థాపన త్వరలో జరగనుందనీ సమాచారం. ఓ సిటీ జిల్లా కార్యాలయాల కేంద్రంగా త్వరలో జరగనుంది. అందువల్ల వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమీకత భవనాలు ఏర్పడడం వల్ల చుట్టుప్రక్కల ప్రాంతాలలోని భూములకు విపరీతమైన డిమాండ్ ఉన్నది. ఇప్పటికే కొంతమంది ముందు చూపుతో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సుమారుగా 10 కిలోమీటర్ల దూరం వరకు భూములను కొనుకోవ టం తో మంచి ధర ఉందని, కలెక్టర్ కార్యాలయం బస్‌స్టాండ్, మామునూరు ఎయిర్పోర్ట్ సమీకృత మార్కెట్ యార్డ్ భవనం పూర్తి అయితే ఇంకా వరంగల్ జిల్లా మరింత అభివృద్ధి దశలోకి వస్తుందని విశ్లేషకులు అభిప్రాయం.

కమనీయంగా కాకతీయ ఉత్సవాలు

వరంగల్‌ను కాకతీయ రాజులు పాలించిన గడ్డ గా గొప్పపేరు ఉన్నది.కొన్ని శతాబ్దాల తరువాత మళ్ళీ పూర్వ వైభవం తీసుక వచ్చేందుకు కాకతీయ ఉత్సవాల కార్యక్రమానికి కాకతీయ రాజుల వంశానికి చెందిన చతిస్గడ్ లోని రాజు ను పిలిపించి కాకతీయ ఉత్సవాలను పురస్కరిం చుకొని సాంస్కృతికకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధం గా క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు సిఎం కప్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

వరంగల్ తూర్పులో కనీవినీ ఎరగని అభివద్ధి : తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

గతంలో కంటే ఇప్పుడు చాలా అభివృద్ధి జరిగింది. రోడ్ల విస్తరణ చేసి మెయిన్ రోడ్లు అద్భుతంగా తీర్చి దిద్దాము, జంక్షన్‌ల సుందరీకరణ చేయడం జరిగింది,ప్రభుత్వ గురుకులాలను ఏర్పాటు చేసుకున్నాం. మంచి విద్య నందించటానికి ప్రయత్నం చేస్తున్నాం.కలెక్టర్ కార్యాలయం,బస్ స్టాండ్ ఏర్పాటు కు శంకు స్థాపన త్వరలో జరిగనుంది. అదేవిధంగా జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్‌లు అతిత్వరలో ప్రారంభిస్తాము. తూర్పులో మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నం.

దశాబ్ధి ఉత్సవాల్లో పోలీస్ శాఖ కృషిని చాటి చెప్పాలి
కాజీపేట ఏసీపీ శ్రీనివాస్



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. గురువారం వేలేరు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ వారి కృషిని చాటి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ సిబ్బంది విశేషమైన కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పోలీస్ శాఖలో అధునాతనమైన టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు సత్వర సేవలు న్యాయాన్ని అందిస్తున్నామని అన్నారు. జూన్ 4న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్ష దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం పోలీస్ సిబ్బందికి దశాబ్ది ఉత్సవాల పై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్, వేలేరు ఎస్ఐ డి హరిత, ఏఎస్సై భీమారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఉప్పలయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

కుస్తీ మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, భారత క్రీడా సమాఖ్య అధ్యక్షులు బ్రిడ్జిభూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సహాయ కార్యదర్శి కుర్ర మహేష్‌లు డిమాండ్ చేశారు గురువారం రోజున సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం వీరయ్య మాట్లాడుతూ గత 40 రోజులుగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేస్తున్న కుస్తీ మల్లయోధులపై మే 28న బీజేపీ ప్రభుత్వం పోలీసులచే అక్రమంగా అరెస్టు చేయించడం దుర్మార్గమైన చర్యని వారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మహిళలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ నిరసన తెలిపే హక్కు లేదా అని వారు ప్రశ్నించారు ఎంతో కష్టపడి మల్ల యోధులు దేశ ప్రతిష్టతను కాపాడితే వారికి ఈరోజు అన్యాయం జరిగితే వారికి అండగా ఉండవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఇదే స్థితి ఉంటే ఢిల్లీ నుండి ఉద్యమం గల్లికి చేరుకొని దేశవ్యాప్త ఉద్యమంగా మారుతుందని వారు హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే.చంద్రకళ, ఉపాధ్యక్షులు చేపూరి గణేష్, మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండు సురేష్, కొమ్ము మంజుల, మనోహర్, లక్ష్మీ, రజిత, ధనమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మానుకోట ఎమ్మెల్యే నా మజాకా
పారపట్టాడు... రోడ్డు చదును చేశాడు.. - ఆశ్చర్యంగా చూసిన వాహనదారులు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆయన అధికార పార్టీ ఎమ్మెల్యే.. తెల్లని చొక్కా వేసుకున్నాడు. బ్లూ జీన్స్ ధరించి కాలేజీ కుర్రాడు లాగా ఉన్నాడు .. రెండోసారి గెలిచి ప్రజల్లో ట్రెండింగ్ లో ఉన్నాడు.. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మూడోసారి గెలిస్తే మంత్రి కూడా అవుతాడు. పూర్వకాలంలో ఆయన ఇంజనీర్ కూడా. హఠాత్తుగా ఆయన పారపట్టాడు నడి రోడ్డుపై మట్టి చదును చేస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేశాడు. వచ్చి వెళ్లే వాహనదారులు ఆగి ఆశ్చర్యంగా చూశారు. ఎమ్మెల్యే అధికార పార్టీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్నాడా అంటూ ఆశ్చర్యంగా చూశారు. ఇదేం విడ్డూరమంటూ ముక్కున వేలేసుకున్నారు. కాని అసలు ఏం జరిగిందంటే మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ శివారులోని గాంధీపురంలో వివాహానికి హజారై తిరిగి వెళ్తున్న క్రమంలో మహబూబాబాద్ ఇల్లందు జాతీయ రహదారి 930పై ఒక దగ్గర రోడ్డు డ్యామేజ్ అయి గుంతలు పడింది. వెంటనే వాహనాన్ని ఆపించాడు. కిందికి దిగాడు గుంతలు పరిశీలించాడు తాను ఇంజనీర్ అని గుర్తు చేసుకున్నాడు. అప్పటికప్పుడు ట్రాక్టర్‌లో మోరం, రెడ్ మిక్స్ తెప్పించి తానే స్వయంగా గుంతలోకి పోయించాడు. కార్యకర్తలు నాయకులు వెంట ఉన్నప్పటికీ తానే స్వయంగా పారాబట్టి మట్టి చదును చేసి రోడ్డుపై గుంత పూడ్చాడు. వెంటనే ఆర్అండ్‌బీ అధికారులకు ఫోన్ చేశాడు. ఇల్లందు జాతీయ రహదారిపై గుంటలు పడ్డాయని వెంటనే పూడిపించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే స్పందించాలని అధికారులను కోరారు పర్మినెంట్‌గా అన్ని గుంతలు పూడ్చాలని ఆదేశించారు. పార పట్టి రోడ్డు చదును చేసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ పనితీరు చూసి పలు వాహనదారులు శభాష్ అంటూ కామెంట్ చేశారు. తాను ఒక ఎమ్మెల్యే అయినప్పటికీ ఎలాంటి ఫీలింగ్ లేకుండా తన స్థాయిని మరిచి నడి రోడ్డుపై వేసవికాలంలో మండుటెండలో పార పని చేసి నలుగురికి ఆదర్శంగా నిలిచారు అని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మార్నేని వెంకన్న, లియాఖ్ల మురళీధర్ రెడ్డి, కొంద్ర ఎల్లయ్య, జెన్న నవీన్‌లు ఉన్నారు.